అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :80 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 13 - నవంబర్- 2025

## జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు



- ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే జాగృతి లక్ష్యమన్న కవిత
- నల్గొండ జిల్లాలో కిలక నేతలు ఉన్నా అభివృద్ధిలో వెనుకబడిందన్న కవిత
- జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదన్న కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి సంస్థతో పెట్టుకున్నవారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని మిగతా..2లో

## తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా..
# జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

- మరోసారి వాయిదా పడిన తెలంగాణ కేబినెట్ సమావేశం
- బుధవరం జరగాల్సిన భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి

## 20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం

- రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం
- నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు.
- బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం



హైదరాబాద్ : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)తో సమన్వయంపై మంత్రి ఉత్తమ్ ఇవాళ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. సీడబ్ల్యూసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ పర్యవేక్షణలో బ్యారేజీల పునరుద్ధరణ చేపడతామని, మిగతా..2లో

## బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి షరతు విధించిన షేక్ హాసీనా




- బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యం ఉండేలా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలన్న హసీనా
- పార్టీపై నిషేధం ఎత్తివేత, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహిస్తే తిరిగి వెళతానని వెల్లడి
- భారత్‌తో సంబంధాలను యూనస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేస్తోందని ఆందోళన

ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...
## మన ఆత్మలను కదిలించలేదు
### ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు


- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



ఢిల్లి : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. మిగతా..2లో

## వర్షాలతో 7500 రైతులకు నష్టం
## ఒక్కొక్కరికి వ్యాపారి రూ.7500 ఆర్థిక సాయం

- అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా వ్యాపారవేత్త పీయూష్ దేశాయ్
- ఒక్కో రైతుకు రూ.7500 చొప్పున సాయం




ఢిల్లి : గుజరాత్?లో ఎంతో మంది నిరుపేద బాలికలకు సాధికారత కల్పిస్తున్న 'హీరాబానో ఖామ్?కర్', ఇప్పుడు అకాల వర్షాల వల్ల ప్రభావితమైన రైతులకు ఆశాకిరణంగా మారింది. సూరత్?కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త పీయూశ్?? భూరాభాయ్? దేశాయ్ ఒక్కో రైతుకు(కౌలుదారు) రూ. 7500 చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించి కర్షకుల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారు. మొత్తం 7500 మంది రైతులకు సహాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు? సూరత్?లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. అకాల వర్షాలు వల్ల? నష్టపోయిన రైతులు అక్కడి? ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. పారిశ్రామికవేత్త పీయూశ్? దేశాయ్? పేద బాలికల్లో విద్యను ప్రోత్సహించేందుకు

## కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా

- కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవద్దని పిటిషన్
- పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్ జోషి, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్ రావు
- ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు
- ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3 వారాల సమయం




## 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

- ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో సంచలన విషయాలు
- 26/11 తరహాలో భారీ దాడులకు ఉగ్రవాదుల కుట్ర
- 200 శక్తిమంతమైన ఐఈడీ బాంబులు సిద్ధం చేసేందుకు ప్లాన్
- కుట్ర వెనుక పాక్ ఉగ్రసంస్థ జైషే మహ్మద్ హస్తం
- ఇప్పటికే 2900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం
- కేసు దర్యాప్తు చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటన దర్యాప్తులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇది కేవలం ఒక్క చోటుకే పరిమితమైన దాడి కాదని, 26/11 ముంబయి తరహాలో మిగతా..2లో

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు




- జనసేనలోకి ద్వారా సంఘాల సభ్యులు
- పవన్ కల్యాణ్ సిద్ధాంతాలే చేరికకు కారణమన్న సభ్యులు
- పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన చిలకం మధుసూదన్ రెడ్డి

## ఎక్కడి సమస్యలు అక్కడే.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కవిత విసుర్లు

నల్గొండ జిల్లాలో కవిత పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసి హోర్డింగ్‌లను మున్సిపల్ అధికారులు తొలగించారు.

తనకు కోమటిరెడ్డికి ఎలాంటి పంచాయతీ లేదని.. కానీ హోర్డింగ్‌లను తొలగించారంటూ కవిత్ ఫైర్ అయ్యారు.



నల్లగొండ, నవంబర్ 12: గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత విమర్శించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనరని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. ఈరోజు నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

## అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

- అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ 2025'
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి
- ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన
- నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్



అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, మిగతా..2లో

మొదటి పేజీ తరువాయి

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ...

# మన ఆత్మలను కదిలించలేదు

"ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరపున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు. ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ధర్మవరంలో జనసేనలో చేరిన 100 కుటుంబాలు

అమరావతి : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ధర్మవరం పట్టణంలో పలువురు ఆ పార్టీలో చేరారు. పట్టణంలోని 36వ వార్డు కొత్తపేట, శాంతినగర్‌కు చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు సహా సుమారు 100 కుటుంబాలు బుధవారం జనసేన తీర్థం పుచ్చుకున్నాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీపై నమ్మకంతో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ వేదిక కాదని, ప్రజల ఆశలు, ఆశయాలకు ప్రతీక అని ఆయన అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తాను నిరంతరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. "కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా, ఏ సమస్య ఎదురైనా నేను ముందుండి పరిష్కరిస్తాను. నేను నిరంతరం మీకు అందుబాటులో ఉంటాను" అని మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా..

# జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.

## కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా

కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మోయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు నలుగురు పిటిషనర్లకు మరో మూడు వారాల సమయం ఇచ్చింది. అప్పటి వరకు కేసులో అంతకు ముందు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో జనవరి రెండో వారానికి మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని అన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు. జిల్లాలో ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు.

# 20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం

విజిలెన్స్, న్యాయకమిషన్ ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు. డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. పరీక్షలు పూర్తయ్యాక సీడబ్ల్యూసీ ఆమోదంతో పనులు మొదలు పెడతామన్నారు. బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రజల డబ్బు ఉందని ప్రతి ప్రాజెక్టులో పారదర్శకత సాంకేతిక సమగ్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయ, ఇంజినీరింగ్ స్థాయిలో జరిగిన తప్పిదాల వల్లే కాళేశ్వరంలో నష్టం జరిగిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సమ్మక్క సారక్క ప్రాజెక్ట్, సీతమ్మసాగర్, సీతారామసాగర్, మోదికుంట వాగు, చనక-కొరట, చిన్న కాళేశ్వరం వంటి పలు ప్రాజెక్టుల పురోగతిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదాలు త్వరితగతిన పొందాలని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పై సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఎర్రకోటపై రుధిరధార



భారతదేశ స్వాతంత్ర్యానికి, సార్వభౌమత్వానికి ప్రతీక లాంటి ఎర్రకోట నెత్తుటితో తడిసింది. దేశానికి గుండెకాయ లాంటి రాజధాని నగరం ఉగ్రదాడితో వణికిపోయింది. ఢిల్లీలోని హైసెక్యూరిటీ జోన్‌లో సోమవారం జరిగిన కారుబాంబు పేలుడులో పదమూడు మంది ప్రాణాలు కోల్పోయారు. అధికార సౌధాలకు కూతవేటు దూరంలో ఉగ్రఘాతుకం చోటుచేసుకోవడంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కొన్నాళ్లుగా బుసలు కొడుతున్న ఉగ్రవాదం ఇప్పుడు హఠాత్తుగా కాటు వేయడం ఆందోళన కలిగిస్తున్నది. ఫిదాయీన్ తరహాలో జరిగిన ఈ దాడి మూలాలు కశ్మీర్‌లో ఉన్నట్టు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తున్నది. కుట్రదారుల్లో ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ పేరు ప్రముఖంగా వినవస్తున్నది. ఎవరు బాధ్యులనేది దర్యాప్తులో తేలవచ్చు. కానీ, పౌరుల భద్రత మాత్రం డోలాయమానంలో పడిందన్నది వాస్తవం. ఉగ్రదాడుల నుంచి కూడా ఎన్నికల లబ్ధి పొందాలని చూసే బీజేపీ ప్రభుత్వం ఉగ్రదాడిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా నిఘా వ్యవస్థల వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఇటీవలే హర్యానా, యూపీ, కశ్మీర్‌లో టెర్రర్ మాడ్యూల్స్ బయటపడ్డాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ డాక్టర్‌ను ఉగ్రవాదులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై గుజరాత్‌లో అరెస్టు చేశారు. వేర్వేరు చోట్ల భద్రతా దళాల దాడుల్లో భారీఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జరిగిన ఢిల్లీ పేలుడు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ (కేంద్రం, ఢిల్లీ, మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు బీజేపీ చేతుల్లోనే ఉన్నాయి) పర్యవేక్షణలో జరిగిన ఘోర నిఘా వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నది. దేశ రాజధానిలో ఉగ్రదాడి జరగడం ఇదే ప్రథమం కాదు. 2001లో ఏకంగా పార్లమెంటుపైనే దాడి జరిగింది. ఎర్రకోట పరిసరాల్లోనూ ఉగ్రవాద చర్యలు జరిగాయి. కాంగ్రెస్ హయాంలో దాడులు జరిగినప్పుడు తాము అధికారంలోకి వస్తే ఉగ్రవాదాన్ని అంతం చేస్తామని బీజేపీ చెప్పుకునేది. కానీ, నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరాక 11 ఏండ్లలో 68 ఉగ్రదాడులు జరిగాయి. 600 మందికి పైగా సైనికులు, పౌరులు ఆ దాడుల్లో మరణించారు. కాంగ్రెస్ పాలనలో పౌరులు ఎక్కువగా మరణిస్తే, బీజేపీ పాలనలో సైనికులు ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతుండటం గమనార్హం. పుల్వామా దాడిలో 40 మంది సైనికులు అమరులు కావడానికి నిఘా, భద్రతా నిర్వహణ లోపాలే కారణమనే విమర్శలు వచ్చాయి. గత ఏప్రిల్‌లో పహల్గాంలో జరిగిన భారీ ఉగ్రదాడిలో 26 మంది సాధారణ పౌరులు బలయ్యారు. ఆ దరిమిలా మోదీ సర్కార్ పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాద స్థావరాలను తుడిచిపెట్టినట్టు చెప్పుకున్నది. కానీ, తాజాగా ఢిల్లీలో జరిగిన కారుబాంబు పేలుడు ఈ లక్ష్యసాధన సంపూర్ణంగా సాధ్యం కాలేదనే సందేహాలకు తావిస్తున్నది. విపక్షాలపై నిరంతరం నిఘా పెట్టే సర్కార్.. ఉగ్రసంస్థల కదలికలను పసిగట్టి, దాడులను నివారించడంలో ఎందుకు విఫలమవుతున్నది? చిత్తశుద్ధి, ఆపై కార్యసిద్ధి లోపించడమే ఇందుకు కారణమని చెప్పక తప్పదు. దాడి జరిగిన తర్వాత హంగామా చేయడం కాదు,

# పేదలకి సొంతిల్లు ఉండాలనేది నా లక్ష్యం సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించారు సీఎం చంద్రబాబు.

### పేదవాడికి సొంతిల్లు ఉండాలి..

ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో %మీవీజు% పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే




నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు.

### జగన్‌పై షాకింగ్ కామెంట్స్

జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ఫైర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వర్షాలతో 7500 రైతులకు నష్టం- ఒక్కొక్కరికి వ్యాపారి రూ.7500 ఆర్థిక సాయం

మొదటి పేజీ తరువాయి



'హిహాబానో ఖమ్కర్?' ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇప్పటివరకు 551 మంది బాలికలకు విద్యా సహాయం అందించారు. ఆదివారం (నవంబర్? 9) రోజున మరో 551 మంది బాలికలకు సహాయం చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఈ ప్రచారం ద్వారా లబ్ధిపొందిన మొత్తం బాలికల సంఖ్య 1,102కు చేరుకుంది. ఈ సందర్భంగా పీయూష్? దేశాయ్? మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును బలోపేతం చేయడంలో బాలికలకు విద్య అందించడం ఉత్తమమైన మార్గం అని పేర్కొన్నారు. మోదీ దివంగత తల్లి హీరాబాయి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమనేది తన సంకల్పమని చెప్పారు. 21 వేల మంది నిరుపేద బాలికలకు, వారు చదువుకోవడానికి అయ్యే ఖర్చులను తీర్చడంలో సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామిక వేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యా ఔత్సాహికులు పీయూష్? దేశాయ్? తీసుకున్న చొరవను ప్రశంసించారు. ఈ చొరవ సమాజంలో ఉన్న ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. దేశాయ్? సమాజానికి నిజమైన ప్రేరణ అని అభివర్ణించారు.

హీరాబానో ఖామ్‌కర్

ఎవరీ పీయూశ్ దేశాయ్??

బనస్కాంత జిల్లాలోని నానోటా గ్రామానికి చెందిన పీయూష్‌భాయ్ దేశాయ్ ప్రస్తుతం సూరత్‌లో వస్త్రాలు, రియల్? ఎస్టేట్?, ఆర్థిక రంగాల్లో తన వ్యాపారాలను నడుపుతున్నారు. ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా 'హీరాబానో ఖామ్?కర్‌ను ప్రారంభించారు. ఈ ప్రచారం బాలికల విద్యకు కావాల్సిన వనరులను అందిస్తోంది. బాలికలకు విద్యను అందించడం వల్ల వారి పేదరికాన్ని విచ్ఛిన్నం చేయడమే కాకుండా, ఆర్థికంగా బలపడటానికి, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి అవకాశం కల్పిస్తాయని పీయూశ్? పేర్కొన్నారు. 'హీరాబానో ఖామ్?కర్?' ప్రచారం తన జీవితంలో అత్యంత సంతృప్తికరమైన పని అని ఆయన అంటున్నారు. కాగా ఈ ప్రచారాన్ని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్? పాటిల్? ప్రారంభించారు. కాగా పీయూష్? దేశాయ్? రైతులకు ఆర్థిక సహాయం ప్రకటించడంతో ఆయనపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. 'వాతావరణంలో మార్పుల కారణంగా రైతులు పెను సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అదే విధంగా చాలా మంది కౌలు రైతులు ఇతరుల భూమిని సాగు చేసుకుంటారు. వారి ఉత్పత్తుల్లో కొంత భాగాన్ని కౌలుగా పంచుకుంటారు. భూమి రికార్డుల్లో వారి పేర్లు కనిపించకపోవడంతో, వారు సహాయ ప్యాకేజీలకు అర్హత సాధించడంలో ఇబ్బంది పడుతుంటారు. అటువంటి సమస్యలకు దేశాయ్ తీసుకున్న చొరవ చాలా మందికి మేలు చేస్తుంది' అని నెటిజన్లు భావిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి షరతు విధించిన షేక్ హసీనా

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : బంగ్లాదేశ్‌కు తిరిగి రావడానికి షేక్ హసీనా ఒక షరతు విధించారు. తాను స్వదేశానికి తిరిగి రావాలంటే బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆమె అన్నారు. గత ఏడాది రిజర్వేషన్ల అల్లర్ల నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన షేక్ హసీనా భారతదేశంలో ఒక గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేసి, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి వెళతానని ఆమె స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితులనే అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని షేక్ హసీనా పేర్కొన్నారు. ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంతో బలమైన



సంబంధాలు కొనసాగించామని, యూనస్ ప్రభుత్వం వచ్చాక మూర?త్వంతో వాటిని బలహీనపరుస్తున్నారని ఆమె విమర్శించారు. కష్టకాలంలో తనకు ఆశ్రయం కల్పించినందుకు భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో విఫలమయ్యానని, దాని నుంచి పాఠాలు నేర్చుకున్నట్లు ఆమె చెప్పారు. అయితే, ఆ సమయంలో విద్యార్థి సంఘాల నాయకులు కూడా బాధ్యత తీసుకుని ఉండాల్సిందని ఆమె అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ న్యాయస్థానంలో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె అన్నారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు. తనను రాజకీయంగా బలహీనపరిచేందుకే ఇలాంటి ఆరోపణలు చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

# 200 ఐఈడీ బాంబులతో దేశవ్యాప్తంగా పేలుళ్లు... ఉగ్రవాదుల కుట్ర!

మొదటి పేజీ తరువాయి

దేశవ్యాప్తంగా వరుస పేలుళ్లతో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు భారీ కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్) బాంబులను సిద్ధం చేసే పనిలో ఉగ్రవాదులు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఉగ్రవాదుల టార్గెట్ లిస్టులో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం వంటి కీలక ప్రాంతాలు ఉన్నాయి. వీటితో పాటు దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, రద్దీగా ఉండే షాపింగ్ మాల్స్‌లోనూ విధ్వంసం సృష్టించాలని పథకం రచించారు. జనవరి నుంచే ఈ కుట్రకు ప్రణాళికలు జరుగుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్



ఉగ్రవాద సంస్థ హస్తం ఉందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడుల కోసం పనిచేస్తున్న 'వైద్యుల టెర్రర్ మాడ్యూల్' గుట్టును అధికారులు రట్టు చేస్తున్నారు. ఇటీవలే జమ్మూకశ్మీర్, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్‌లలో కేంద్ర ఏజెన్సీలు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం ఈ కుట్ర తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేపట్టింది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. పేలుడు జరిగిన ప్రాంతం నుంచి సేకరించిన 40 ఫోరెన్సిక్ నమూనాల్లో అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. దర్యాప్తు పురోగతిపై చర్చించేందుకు బుధవారం సాయంత్రం ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌తో ఉన్నతస్థాయి సమావేశం కానున్నారు ఈ ఉగ్ర ముఠా సభ్యులు టర్కీలో జైషే హ్యాండ్లర్లతో సమావేశమై కుట్రకు తుదిరూపు ఇచ్చినట్లు కూడా దర్యాప్తులో తేలింది. వాస్తవానికి దీపావళి పండుగ సమయంలోనే జనసమ్మర్థం ఉన్న ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, అది విఫలమైంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటివరకు 13 మంది మృతిచెందగా, అనేకమంది గాయపడ్డారు.

# అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి

అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

### నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు. భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు



వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

### 'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

### స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

### విద్యా వ్యవస్థలో పంచ సూత్రాలు

ఉన్నత విద్యారంగాన్ని నాలెడ్జ్ అండ్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చేందుకు ఐదు కీలక అంశాలపై దృష్టి సారించామని లోకేశ్ వివరించారు.

1. కరిక్యులమ్ టు కెరీర్: పరిశ్రమలతో కలిసి సిలబస్ రూపొందించి, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం.
2. రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్: ప్రతి విశ్వవిద్యాలయంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ హబ్‌లు, స్టార్టప్ కేంద్రాలు ఏర్పాటు చేయడం.
3. డిజిటల్ నైపుణ్యాలు: ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్స్ వంటి ఆధునిక కోర్సులను విస్తరించడం.
4. అంతర్జాతీయాకరణ: ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుని, విద్యను సాఫ్ట్ పవర్‌గా మార్చడం.
5. ప్రాంతీయ సమతుల్యత: పారిశ్రామికీకరణ కోసం క్లస్టర్ ఆధారిత విధానాన్ని అనుసరించడం.

ఈ కార్యక్రమంలో సీఐఐ సదరన్ రీజియన్ చైర్మన్ అశ్విన్ మహాలింగం, విట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జీవీ సెల్వం, ఏపీ ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ కె.రత్నషీలామణి తదితరులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభ స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా అనంతగిరి నందు శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారము జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్ లతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో కలెక్టర్ కి స్వాగతం పలికారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్ , ఆర్ డి ఓ వాసు చంద్ర , డి పి ఆర్ ఓ చెన్నమ్మ, తహసిల్దార్ లక్ష్మీనారాయణ , ఆలయ ఇ ఓ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్ని శాఖల ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ కోరారు. బుధవారం టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా 2025-26 సంవత్సరానికి గాను ఐడీఓసీలోని విద్యాశాఖ కార్యాలయంలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్, టిఎన్జీవో ఉపాధ్యక్షులు శివకుమార్,సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, టిఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, విద్యాశాఖ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు అన్వేష్, టీఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ ముఖ్య సలహాదారు సుదర్శన్ రెడ్డి సన్మాన సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి కోరారు. నగరంలోని కాంగ్రెస్ భవన్ లో రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లాలని సుదర్శన్ రెడ్డికి ముఖ్య సలహాదారులుగా నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో మంత్రిగా జిల్లాకు ఎన్నో సేవలు సుదర్శన్ రెడ్డి చేసారని అన్నారు. నిరంతరం ప్రజల కోసం ఆలోచించే నాయకుడికి మంత్రి హోదా ఇవ్వడం సంతోషకర విషయం అని తెలిపారు. ముఖ్య సలహాదారులుగా నియమితులైన తర్వాత మొదటి సారీ జిల్లాకు సుదర్శన్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడం జరుగుతుందని అన్నారు. మాధవ్ నగర్ సాయి బాబా మందిరం నుండి బైక్ ర్యాలీ మధ్యాహ్నం 1 అమలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. అక్కడి నుండి పాత కలెక్టర్ గ్రౌండ్ చేరుకుని మధ్యాహ్నం 2 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని సభను విజయవంతం చేయాలని మానాల మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు జరిమానా





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 12 మందిలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ నలుగురికి జైలు శిక్ష విధించగా, 8 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 12 మందికి బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సెకంట్ క్లాస్ మెజిస్ట్రేట్ మందు హాజరు పరచగా నిజామాబాద్ లోని అంబేద్కర్ కాలనికి చెందిన అరుణ్, గాజుల పేట్ కు చెందిన రవి, వీరన్న గుట్టకు చెందిన శ్రీనివాస్ కు మూడు రోజుల జైలు శిక్ష, నిజామాబాద్ కు చెందిన వాగ్మారే గజానన్ కు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

# జాగృతి జనం బాట ప్రజా చైతన్య పాదయాత్ర















**అక్షరవిజేత :** తెలంగాణ ఆవిర్భావం అనేది కేవలం రాజకీయ ఫలితం కాదు అది అనేక తరాల త్యాగాల, కన్నీటి, కష్టాల ప్రతిఫలం. ఈ ఉద్యమ కాలంలో ప్రజలలో చైతన్యం నింపిన స్వరం "జాగృతి". ఆ స్వరానికి రూపకర్తగా, ఆ ఆత్మకు ఆవిర్భావకర్తగా నిలిచినది కల్వకుంట్ల కవిత. ఆమె పేరు ప్రస్తావనతోనే తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన సాంస్కృతిక ఉత్సాహం, బతుకమ్మ పూలవైభవం, మహిళా చైతన్యం మన కళ్ల ముందుకు వస్తాయి. ఇప్పుడు ఆమె చేపట్టిన "జాగృతి జనం బాట" ప్రజల హృదయాలను మళ్లీ తాకుతోంది.కవిత "జాగృతి" అనే పేరును కేవలం ఒక సంస్థగా కాకుండా, ఒక భావనగా తీర్చిదిద్దారు. ఉద్యమ కాలంలో ప్రజలలో తెలంగాణ ఆత్మను రగిలించిన ఆ సంస్థ ఇప్పుడు అభివృద్ధి దిశగా ప్రజల ఆలోచనలను మలుస్తోంది. ఆమె యాత్రల్లో రాజకీయ అర్థం కంటే మానవతా దృక్పథం ఎక్కువగా కనిపిస్తుంది. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో అడుగుపెడుతూ ప్రజల కష్టాలు వింటున్నప్పుడు, ఆమె ఒక నాయకురాలిగా కాకుండా ఒక సోదరిగా, ఒక తల్లిగా, ఒక తెలంగాణ కూతురుగా కనిపిస్తుంది."జాగృతి జనం బాట" అనేది కేవలం పాదయాత్ర కాదుబీ అది ప్రజల మధ్య నడిచే మనసుల యాత్ర. ఈ యాత్రలో కవిత ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ, వారికి చైతన్యం నింపుతున్నారు. ఆమె మాటల్లో ఒక స్పష్టమైన విశ్వాసం ఉంది. "ప్రజలే పాలనకు మూలం, చైతన్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం." ఈ సందేశం ప్రతి గ్రామంలో, ప్రతి యువకుడిలో ప్రతిధ్వనిస్తోంది.కవిత ప్రసంగాలు రాజకీయ విమర్శలతో నిండివుండవుబీ అందులో ప్రజలపై ప్రేమ, తెలంగాణపై గౌరవం, మహిళా సాధికారతపై నమ్మకం ప్రతిఫలిస్తాయి. ఒక నాయకురాలిగా కాకుండా, ఒక పౌరురాలిగా, ఒక సోదరిగా ఆమె మాట్లాడే మాటలు ప్రజల మనసును తాకుతాయి. ఆమె ప్రతి కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిని, భాషను, మనసును ప్రోత్సహించే ప్రయత్నం కనిపిస్తుంది. ఆమె మాటల్లో ఉన్న ఉత్సాహం, ఆత్మవిశ్వాసం ప్రజలలో కొత్త ఆశను కలిగిస్తోంది."జాగృతి జనం బాట" అనేది కొత్త తరానికి ఒక స్ఫూర్తి. యువతకు సమాజంపై బాధ్యతను గుర్తుచేసే పిలుపు ఇది. పల్లె పల్లె తిరుగుతూ ఆమె చెబుతున్నది. "ప్రజలు స్వయంగా ఆలోచించాలి, మార్పు కోరుకోవాలి, తమ భవిష్యత్తును తాము మలచుకోవాలి." ఈ సందేశం రాజకీయాలను మించి, ప్రజా చైతన్యానికి ఒక దిశ చూపుతోంది. కవిత ప్రయత్నం కేవలం ఒక పార్టీకి పరిమితం కాకుండా, తెలంగాణ ఆత్మను మేల్కొల్పే దిశగా సాగుతోంది.కవిత "జాగృతి" ద్వారా ఇప్పటివరకు మహిళా సాధికారత, విద్య, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం వంటి రంగాల్లో ఎన్నో కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యంగా బతుకమ్మ పండుగను ప్రపంచస్థాయికి తీసుకెళ్లి, తెలంగాణ మహిళల గౌరవాన్ని పెంచిన ఘనత ఆమెకే చెందుతుంది. ఆ సాంస్కృతిక ఉద్యమాన్ని ఇప్పుడు ప్రజా ఉద్యమంగా విస్తరించడమే "జాగృతి జనం బాట" లక్ష్యం.ఇప్పటి తెలంగాణ రాజకీయ పరిస్థితుల్లో ప్రజల్లో నిరుత్సాహం, అసంతృప్తి కనబడుతున్న వేళ, కవిత గారి యాత్ర ప్రజలలో మళ్లీ ఒక ఆశను నింపుతోంది. ఆమె ప్రవేశించే ప్రతి ఊరిలో సాంస్కృతిక వేడుకలతో పాటు, చర్చలూ, విన్నపాలూ, పరిష్కార సూచనలూ కలుస్తాయి. ఇది తెలంగాణ ప్రజా రాజకీయాలకు ఒక కొత్త రూపం, కొత్త స్వరం. కవిత యాత్ర ఒక రాజకీయ ప్రయత్నం మాత్రమే కాదు, ప్రజల హృదయాలను తాకే సామాజిక చైతన్య పథం."జాగృతి జనం బాట తెలంగాణ ప్రజల మనసులో మళ్లీ ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం. ఇది కేవలం వ్యక్తిగత రాజకీయ ప్రయాణం కాదు తెలంగాణ భవిష్యత్తుపై ఉన్న బాధ్యతతో కూడిన సమూహ యాత్ర. కల్వకుంట్ల కవిత ఈ ప్రయాణం తెలంగాణ లో మహిళా నాయకత్వానికి ఒక ప్రతీకగా, ప్రజా చైతన్యానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తోంది.కవిత గారి అడుగులు తెలంగాణ చరిత్రలో కొత్త మార్గాన్ని వేస్తున్నాయి. ఈ యాత్ర తెలంగాణ ఆత్మను మళ్లీ మేల్కొలిపే నూతన ఆరంభం. ఆమె పాదయాత్రలో కనిపిస్తున్న ప్రతి చల్లని చిరునవ్వు, ప్రతి మాట, ప్రతి కల తెలంగాణ ప్రజల హృదయాలను తాకుతోంది. "జాగృతి జనం బాట" కేవలం తెలంగాణ రోడ్ల మీద నడిచే యాత్ర కాదుబీ అది తెలంగాణ మనసులో నడుస్తున్న పునర్జన్మ.

సోరుపాక అనిల్ కుమార్.
కాకతీయ విశ్వవిద్యాలయం.

# చదువుతోపాటు మానవతా విలువలు నేర్పించాలి

(నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా)



**అక్షరవిజేత :** దేశపు భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని అందరికీ తెలిసిన విషయం. ప్రతి సంవత్సరం నవంబర్ 14న దేశం మొత్తం బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది. భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని ఈ రోజున బాలల దినోత్సవంగా జరుపుకోవడం ప్రత్యేకత. "చిన్నపిల్లలకు మానవతా విలువలను ఏ విధంగా బోధించాలి. ఇప్పటి వేగవంతమైన ప్రపంచంలో సాంకేతిక విజ్ఞానం, పోటీ, ఆత్మకేంద్రిత జీవనశైలి పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల్లో మానవతా విలువలను పెంపొందించడం అత్యంత అవసరం. విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు ు మంచి మనిషిగా మారడం, ఇతరుల పట్ల దయ, గౌరవం, సహనం కలిగి ఉండడం కూడా అంతే ముఖ్యమైనవి. నేటి ఆధునిక ప్రపంచం లో ధన సంపాదన, వస్తు సమృద్ధి వెంట పరుగులు పెడుతుంది. ఈ పరుగులో మానవతా విలువలు చేజారిపోతున్నాయి. నేడు సామాజికంగా , కుటుంబ పరంగా, వ్యక్తిగతంగా దిగజారుడుతనం ప్రజల్లో బాగా కనబడుతుంది. ఆత్మహత్యలు అత్యాచారాలు దోపిడీ దురాగతాలు రోజురోజుకి పెరుగుతున్నాయి వీటిని అరికట్టడంలో ప్రభుత్వాల బాధ్యత పరిమితమే, శాశ్వత పరిష్కారం అందించాలంటే అసలు పాత్ర తల్లిదండ్రులదే, రేపటి సమాజ బాధ్యత వారి చేతుల్లోనే ఉంది. పిల్లలకు చదువుతోపాటు మానవతా విలువలను కూడా బోధించాలి. వారిలో ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం నైతిక విలువలు, మన సంస్కృతి పట్ల, మన ధర్మం పట్ల అభిమానం జాతీయతా భావాలను పెంపొందింపజేయాలి. ఇందుకు తల్లిదండ్రులు తమ ఇళ్ళనే విలువల పాఠశాలలుగా మలుచుకోవాలి. లేదంటే పిల్లలకు తల్లిదండ్రులకు ఉన్న సంబంధం రెక్కలు రాగానే తల్లిదండ్రులను విడిచి ఎగిరిపోయే పక్షి పిల్లలకు పక్షులకు ఉన్న సంబంధముల మిగిలిపోతుంది. కాబట్టి మన పురాణ ఇతిహాసాలు, చరిత్రలో పేర్కొన్న సాహస బాలలు, మహాపురుషులు, మహనీయుల అద్భుత గాధలను పిల్లలకు చెప్పాలి. తద్వారా వారు గొప్ప వ్యక్తులుగా ఆపై గొప్ప తల్లిదండ్రులుగా ఉన్నత వ్యక్తిత్వంతో బాధ్యతయుత పౌరులుగా రూపొందుతారు. అప్పుడు మనవైన విలువలతో వర్ధిల్లుతారు.మానవతా విలువలను బోధించే మొదటి పాఠశాల ఇంటి నుంచే ప్రారంభమవుతుంది. తల్లిదండ్రుల ప్రవర్తన, మాట్లాడే తీరు, ఇతరులతో వ్యవహరించే విధానం పిల్లలపై గాఢమైన ప్రభావం చూపుతుంది. కాబట్టి పెద్దలు ముందుగా మంచి ప్రవర్తనతో ఆదర్శంగా నిలవాలి. పాఠశాలల్లో కూడా విలువల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. చిన్న కథల ద్వారా, నీతికథల పఠనం, నాటికలు, సేవా కార్యక్రమాలు, సామూహిక ఆటలు వంటి పద్ధతుల ద్వారా పిల్లలలో సహకారం, స్నేహభావం, సహనశీలత వంటి గుణాలను అభివృద్ధి చేయవచ్చు. మానవతా విలువలు పుస్తకాలలో నేర్చుకునేవి కావుబీ అవి అనుభవం, అనుసరణ, మరియు పరిసరాల ద్వారా పిల్లలలో బలపడతాయి. అందుకే సమాజం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పిల్లలకు మనిషిగా ఎలా జీవించాలో చూపాలి. మానవతా విలువలను చిన్న వయసులో నేర్పితే, వారు పెద్దయ్యాక సమాజానికి శ్రేయస్సు చేకూర్చే పౌరులుగా మారుతారు. మనిషితనమే మహా విద్య అనే సత్యాన్ని పిల్లల మనసుల్లో నాటుదాం. కాబట్టి పిల్లలకు ఎల్లప్పుడూ మంచి విలువలను బోధించాలి వారిని ఎల్లప్పుడూ మంచి పనులకు ప్రోత్సహించాలి. విద్య పిల్లలకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. కానీ విద్యతోపాటు మానవతా, నైతికతా విలువలు కూడా అవసరం. పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్య కొనసాగింపుతో పాటు క్షమ, సహనం, దయా, సహజీవనం వంటి విలువలు నేర్పాలి. ఇవే వారి జీవితానికి పునాది అవుతాయి.

**విలువలతో పాటు విద్య ప్రాముఖ్యత:**

విద్య పిల్లలకు కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. కానీ విద్యతోపాటు మానవతా, నైతికతా విలువలు కూడా అవసరం. పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్య కొనసాగింపుతో పాటు క్షమ, సహనం, దయా, సహజీవనం వంటి విలువలు నేర్పాలి. ఇవే వారి జీవితానికి పునాది అవుతాయి. పిల్లల్లో మానవతా విలువల పెంపుడు ఎలా? ఇంట్లో, స్కూల్లో పిల్లలకు మంచి ప్రవర్తన కోసం గొప్ప వ్యక్తుల కథలు, అనుభవాలను పంచాలని పెద్దలు గమనించాలి. సమాజంలో అందరినీ సమానంగా చూసే నైతిక దృక్పథాన్ని పెంపొందించాలి. ఎవరికైనా సహాయపడే, సహాయపడే మనసు ఉండేలా ప్రోత్సహించాలి. పర్యావరణం, ప్రజలు, జీవరాజుల ప్రాముఖ్యతను పిల్లలకు వివరంగా చెప్పాలి. ఇతరులకు గౌరవం, సహనం, సహాయంపై ఆసక్తి కలిగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నేటి బాలలే రేపటి సమాజపు పునాది. కేవలం పుస్తకాల చదువుతో ఖచ్చితంగా సరిపోదు. మానవతా విలువలు, జ్ఞానం కలిగిన వ్యక్తులుగా ఎదగేలా పిల్లలను అలువడించడమే ఈ బాలల దినోత్సవం సందేశం. డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి , లైబ్రేరియన్ కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ,వరంగల్. 9849375829

# బుగ్గజాతర ప్రాధాన్యత ప్రజలకు తెల్పడానికే ఈ పాదయాత్ర



ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ జాతర వరకు పాదయాత్ర చేసిన ఇబ్రహీంపట్నం యువత.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం (బుగ్గ జాతర) కు ఇబ్రహీంపట్నం యువకులు పాదయాత్రగా వెళ్లారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆరుట్ల గ్రామంలోని కోరిన కోరికలు తక్షణమే తీర్చే కొంగు బంగారం దక్షిణ కాశీగా పిలవబడే శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి ఇబ్రహీంపట్నంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దర్శించుకుని శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి శివాలయంలో ఆ పరమ శివునికి అభిషేక కార్యక్రమం జరిపిన ఇబ్రహీంపట్నం యువత. ఇబ్రహీంపట్నం నుండి బుగ్గ రామలింగేశ్వర స్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరి 20 కిలోమీటర్ల మేర ఖాళీ నడకన వెళ్లి సుమారు మూడున్నర గంటలు ప్రయాణించి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపి దర్శనం చేసుకున్నారు. ఆరుట్ల గ్రామ పొలిమేర ప్రాంతంలో గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ పలువురు గ్రామ ప్రజలతో కలిసి పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ అనంగళ్ల యాదయ్య కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ పాదయాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం పాదయాత్ర భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ... తమ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం రామలింగేశ్వర స్వామి మహిమలు, జాతర విశిష్టత, సనాతన హిందూ ధర్మం గురించి దారి పొడవున ప్రజలకు తెలుపుతూ ముందుకు కదిలినట్లు తెలిపారు. ఈ పవిత్రమైన కార్తీకమాసంలో ఆ పరమశివుని భక్తిశ్రద్ధలతో నిత్యం దీపారాధన చేస్తూ ఆ బోళశంకరుని ఆశీస్సులు పొందాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితం ఆనందమయంగా మారాలని సంకల్పం తీసుకున్న మిత్రులు ముత్యాల మహేందర్, సురమోని బాబ సాగర్, హనుమంతు సుదర్శన్, కాశమల్ల నర్సింగరావు, చెనమోని గోపాల్, పానుగంటి నరేందర్, పంది బుగ్గ రాములు, ముత్యాల సంతోష, మారోజు యాదగిరి చారి, చీమల కృష్ణ యాదవ్ పాదయాత్ర చేసినట్టు తెలిపారు.

# మెథడిస్ట్ క్రిస్టియన్ జాతరకు పెద్ద ఎత్తున హాజరైన భక్తులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రతిష్టాత్మకంగా సాగే ధారూర్ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర అంగరంగ వైభవంగా మంగళవారం బిషప్ షిమోన్ ప్రారంభించారు. బుధవారం రెండవ రోజు రాష్ట్ర ప్రజలే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర గోవా తదితర రాష్ట్రాల ముఖ్య పట్టణాలు, పల్లెటూళ్ళ నుండి భక్తులు ఏసుక్రీస్తు ప్రవచనాలను పఠించారు. బైబిల్ లోని బిషప్ లు లోక హితోక్తులను వివరించారు. భక్తులు శ్రద్ధగా విని తరించారు. ధరర్ క్రిస్టియన్ మెథడిస్ట్ జాతర నవంబర్ 11 నుండి 16వ తేదీ వరకు నిర్విఘ్నంగా కొనసాగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అన్ని వసతులను సమకూర్చుతున్నది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తుతో పాటు గస్తీ నిర్వహించనున్నారు. పర్యాటకుల కోసం ప్రత్యేకంగా జాతరకు సంబంధించిన దుకాణాల సముదాయాలు పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకంగా రైళ్లు, బస్సుల సౌకర్యాన్ని కల్పించారు. జాతరలో ఏసుక్రీస్తు భజనలు కీర్తనలు ప్రార్థనలు హోరెత్తాయి. యేసు సిలువ వద్ద ఆరు రోజులపాటు ప్రత్యేక ప్రార్థనలు బిషప్ లు నిర్వహించనున్నారు. కార్యక్రమాలు వక్తల ప్రసంగాలు ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించనున్నారు. జాతరకు వచ్చే భక్తులు బంగారం వెండి నగదు గొర్రెలు మేకలు కోళ్ళు



ఆవులను దానంగా అందజేస్తారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మిక వర్గ చైతన్యంతో పని చేస్తాము... సీఐటీయూ



సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా యెలమోని స్వప్న.

నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా చింతపట్ల ఎల్లేశ.

జిల్లా కమిటీ సభ్యులుగా పి.జెగన్ ఎన్నిక.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లాలో కాటేదాన్ రాజేంద్ర నగర్ మండలంలో 2025 నవంబర్ 10, 11 తేదీల్లో సీఐటీయూ 4 వ జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయి. రెండవ రోజు టి.ఎల్.ఎం గార్డెన్ లో జరిగాయి. సీఐటీయూ 4వ జిల్లా మహా సభలో రెండవ సారి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిగా యెలామోని స్వప్న, నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా చింతపట్ల ఎల్లేశ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులుగా పి.జెగన్ లను ఎన్నుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీకి, మున్సిపల్ కార్మికులకు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజన కార్మికులు, భవన నిర్మాణ రంగం, ట్రాన్స్పోర్ట్, అమాలికార్మికులు, పరిశ్రమలో ఉన్నా వర్కర్స్, పాలడైరీ వర్కర్స్ కు మమ్ములను ఈ ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం పోరాటం చెయ్యాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఓబీ కమిటీకి మా మీదా నమ్మకంతో పంపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియ జెస్తున్నాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం కార్మిక వర్గ చైతన్యంతో పని చేస్తాము, దేశంలో ఉన్నటువంటి ప్రజల సంపద మొత్తము బిజెపి ప్రభుత్వం 9 మంది బడా కార్పొరేటు పెట్టు బడి దారి సంస్థల కు బాధ్యతంగా అమ్మేస్తుంది, దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేస్తా ఉంది, వీటన్నిటిని తిప్పి కొట్టడం కోసం కార్మికులను ఐక్యం చేసి ఉద్యమ పోరాటం చేస్తామని అన్నారు, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర రంగాలలో పని చేస్తున్న కార్మికులు 75 రంగాలలో స్కీం వర్కర్స్ గా పనిచేస్తున్న కార్మికుల కోసం పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఉద్యోగుల పర్మినెంట్, ఉద్యోగ భద్రత వంటి ఇతరతర సమస్యల కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# సమయపాలన, క్రమ-శిక్షణ ఉన్నతికి సోపానం




**అక్షర విజేత ఖమ్మం:** విద్యార్థులకు సమయపాలన, క్రమశిక్షణ వారి ఉన్నతికి సోపానాలని, పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగానికి చేస్తున్న సేవలుఅభినందనీయము, ఆచరించదగినదని పెద్దవెంకటగిరి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి అన్నారు. పెద్దవెంకటగిరి ఉన్నత పాఠశాల విద్యార్థులకై ఉపాధ్యాయుల అభ్యర్థన మేరకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ???? కుర్చీలను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి కి ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందజేశారు. ఈసందర్భముగా జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయిని దొడ్డా స్రవంతి మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశ్రాంత ఉపాధ్యాయులు పరిశ పుల్లయ్య చేస్తున్న అవిశ్రాంత సేవలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు మంచిలక్ష్యం నిర్దేశించుకొని దానికనుగుణంగా చదవాలని ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య విద్యార్థులను కోరారు. కుంచకూరి సతీష్, ఝాన్సీ కుమారి పెళ్లి రోజు సందర్భముగా వారి అభీష్టం మేరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపకరించేలాకుర్చీలుఅందచేసినట్లుట్రస్ట్ చైర్మన్ పుల్లయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బికోట్యా, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీదేవి, ఉపాధ్యాయులు సువర్ణప్రసాద్, వీరబాబు, రమణ, రమేష్, కృష్ణకుమారి, రవికిషోర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల యుగంధర్ పట్టుదలతో 46 వ డివిజన్ లో విద్యుత్ ఆధునీకరణపనులుబాణాలు

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు నిర్వహిస్తున్న పల్లె బాట,పట్టణబాట కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొట్టమొదటి సారిగా 46 వ డివిజన్ లో చేపట్టే విద్యుత్ పనులకు డి ఇ రామారావు,,ఎ డి ఇ నాగార్జున,ఏ ఇ క్రాంతి సింహా,, సబ్ ఇంజినీర్ నాగరాజు, ఫోర్ మెన్,, లైన్ ఇన్స్పెక్టర్, తదితరులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.46వ డివిజన్ లో ఎన్నో ఏండ్లుగా రోడ్డు కు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలు,, ఇండ్ల మీదనుండి వెళ్తున్న విద్యుత్ తీగలు, శిథిలావస్థలో ఉన్న స్తంభాలు, పెరిగిన అవసరాలకు తగ్గట్లు లేని విద్యుత్ (లోడ్) తీగల స్థానంలో కొత్త వాటిని అమర్చాలని యువ నాయకుడు తుమ్మల యుగంధర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి,దానికి అంచనాలు వేయించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మున్సిపల్ సాధారణ నిధుల నుండి 8,,62,677/s- రూపాయల చెక్కు ను ట్రాన్స్ కో కు పంపించి ఎన్నాళ్లుగానో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు యుగంధర్ బాబు చరమ గీతం పాడటం జరిగింది. ఎంతో మంది నాయకుల వచ్చారు, పొయ్యారు కానీ పట్టుదలతో సమస్యను పరిష్కరించిన ఏకైక నాయకుడు తుమ్మల యుగంధర్ మాత్రమేనని 46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ అన్నారు, మా డివిజన్ సమస్యల పట్ల వేగంగాస్పందిస్తున్న యుగంధర్ కు మా డివిజన్ ప్రజలు ఎల్లవేళల కృతజ్ఞతా భావంతో ఉంటారనీ అన్నారు.. మన పరిసరాలు అభివృద్ధి చెందినప్పుడే నిజమైన అభివృద్ధి అని నమ్మే నాయకుడు తుమ్మల నాగేశ్వర రావు అని, ఎంత మందికి మొరపెట్టుకున్నా పెడ చెవిన పెట్టిన పనిని చేసి చూపిస్తున్న అభివృద్ధి ప్రదాతకు డివిజన్ ప్రజల తరపున




ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేస్తున్నామని అన్నారు.

# ఇందూరు కళాభారతి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ బుధవారం ఇందూరు కళాభారతి నిర్మాణ స్థలాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. బుధవారం కళా భారతి కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులతో ఎమ్మెల్యే ధన్ పాల్ చర్చించి ప్రాజెక్టు ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలు, బకాయిలు, పెండింగ్ లో ఉన్న నిర్మాణ భాగాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూర్ నగరం అన్న, ఇందూరు జిల్లా అన్న కళాకారుల గడ్డ, ఇక్కడ జిల్లా వ్యాప్తంగా చూస్తే వేలాదిమంది కళాకారులున్నారు. ఈ జిల్లాలలో జాతీయ, అంతర్జాతీయకి స్థాయి ఎదిగిన కళాకారులు ఇందూర్ జిల్లాలో ఉన్నారని, వాళ్లందరికీ కూడా ఒక వేదిక వస్తుందని చాలా సంతోషమన్నారు. ప్రస్తుతం అద్భుతమైన వర్క్ నడుస్తుందని, కళాభవనానికి బడ్జెట్ 116 కోట్లు కాగా మొదట 50 కోట్ల మంజూరు చేశారన్నారు. 27 కోట్ల బకాయిలు ఒక సంవత్సరం నుంచి పెండింగ్ ల ఉన్నాయని కాంట్రాక్టర్ తమ ద%-%ష్టికి తెచ్చారన్నారు. దశాబ్దాల నుండి ఎదురుచూస్తున్న కళాకారుల కళ ఏదైతే ఈ కళాభారతి భవన్ ఉందా దాన్ని పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్ల బిల్లులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. 66 కోట్ల నిధులు మంజూరు చేసి పని ఆటంకం కాకుండా చూడాలని ఎందుకంటే ఇది ఒక్కరి కోసం కాదని ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు కూడా చాలా ఉపయోగపడుతుందన్నారు. స్టేట్ లెవెల్ పోటీలు ఇక్కడ బ్రహ్మాండంగా నిర్వహించుకోవచ్చుని, ఇది పూర్తయితే తెలంగాణలోని అత్యాధునిక హంగులతో కళాభారతి భవనాన్ని కళాకారులకు కోసం నిర్మించబడుతుందన్నారు. కాంట్రాక్టర్ కు పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేస్తే మిగతా వర్క్ స్టార్ట్ అవుతుందని, మళ్లీ



బడ్జెట్లో 66 కోట్లు మంజూరు చేస్తే తెలంగాణలోని అత్యాధునిక కాలభారతి భవనం పూర్తి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈ ప్రవీణ్ కుమార్, సాయికుమార్, నాయకులు మాజీ కార్పొరేటర్ ప్రభాకర్, మఠం పవన్, మారేవర్ కృష్ణ, బట్టికిరి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# మాడిఫైడ్ సైలెన్సర్లను బిగించుకున్న వాహనదారులపై కఠిన చర్యలు

అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మాడిఫైడ్ సైలెన్సర్లను అక్రమంగా బిగించుకున్న వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీలో పట్టుబడిన 350 మాడిఫైడ్ సైలెన్సర్లను సీజ్ చేసి బుధవారం నగరంలోని రైల్వే స్టేషన్ ముందు అడిషనల్ డీసీపీ ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మాడిఫైడ్ సైలెన్సర్లను అక్రమంగా బిగించుకున్న వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని, ముమ్మందు కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఎవరైనా మాడిఫైడ్ సైలెన్సర్ బిగించుకొని ప్రజల ప్రశాంత వాతావరణం, మానసిక స్థితి, ప్రజల ఆరోగ్యం పైన ప్రభావం చూపేటువంటి మాడిఫైడ్ సర్వీస్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. మోడీఫైడ్ సైలెన్సర్స్ బిగించే వ్యాపారులపైన చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మోటార్ వాహన సవరణ చట్టం 2019 ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి మొదటిసారి పదివేల రూపాయల జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని అన్నారు. మొదటిసారి పట్టుబడిన తర్వాత మూడు సంవత్సర కాలంలో మరొకసారి పట్టుబడినట్లైతే రెండవసారి పదిహేను వేల రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా జరిమానా తో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని, ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏసిపి మస్తాన్ అలీ, నిజామాబాద్ డివిజన్ ఏసిపి రాజా వెంకటరెడ్డి, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ఆర్ఐ సురేష్, శ్రీనివాస్, వినోద్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలను

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

దేశవ్యాప్తంగా పిపిపి మోడ్ లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు.

సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.




**అక్షర విజేత ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో డ్రైనేజీ సమస్యలపై సిపిఎం నిరసన




**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప 53, 54 బ్లాక్‌ల దగ్గర పొంగుతున్న డ్రైనేజీ సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ఇటీవల కొత్తగా డ్రైనేజీ పైపులు వేశారు. అయితే, లింకులు సరిగా కలపకపోవడంతో 53, 54 బ్లాక్‌ల వద్ద డ్రైనేజీ నీరు లీకై రోడ్లను నింపేసిందని, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కొత్తగా వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఈ డ్రైనేజీ లీకేజ్ సమస్యను మున్సిపల్ అధికారులు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజల స్థానిక సమస్యలను ప్రభుత్వ అధికారులు స్వయంగా పరిశీలించి, ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. స్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే పేదరికం నుండి శాశ్వత యుక్తి లభిస్తుంది





గురుకులాలు విద్యార్థుల పాలిట వరం

ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

హనుమకొండ జిల్లా కార్యవర్గంలిలి



**అక్షర విజేత: హణమకొండ :** బుధవరం రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ గారిని కలిసి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హనంకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రియంబర్స్మెంట్ బకాయిల సమస్య కారణంగా అనేకసార్లు కళాశాలను డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది అలానే వరదల కారణంగా కూడా కళాశాలలను మూసి వేయడం జరిగింది కావున డిగ్రీ విద్యార్థుల సిలబస్ ఇంకా పూర్తికాలేదు ఇలాంటి సమయంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉంటుందని కావున యూనివర్సిటీ అధికారులు పరీక్షలను వాయిదా వేసి వారికి సిలబస్ పూర్తిగా చదువుకునే సమయాన్ని ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు బీక్షిత్ రెడ్డి ఆకాష్ నందు ప్రసాద్, కిషోర్ ప్రశాంత్, తరుణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ చిలకనగర్ లో 96 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ

బాక్స్ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల..

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల..

బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి..





## మల్లాపూర్ డివిజన్లో పలు రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి..





## బాల్యంలో పసుపు తాడు- భవిష్యత్ లో ఉరి తాడు



## గువ్వల. కృష్ణ కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





## అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





## ఈనెల 17న చలో ఢిల్లీ ప్రోగ్రామ్ను విజయవంతం చేయండి



## బాల్య వివాహ రహిత ఖమ్మం జిల్లా మన అందరి లక్ష్యం కావాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.



## ముగిసిన జిల్లా స్థాయి బాల బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు





## ఈనెల 22న ఐఏఎల్ ఆధ్వర్యంలో ఏఐబిఇ నమూనా పరీక్ష



## ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు







# వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిర్చి పంటలను పరిశీలించిన అధికారులు

## పంటలపై రైతులకు పలు సూచనలు చేసిన నవీన్. మరియు లావణ్య




**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** వెంకటాపురం మండలంలోని పాత్రపురం మరియు తదితర గ్రామాల్లో వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులు క్షేత్ర స్థాయి లో మిర్చి పంట పరిశీలన చేసి వాతావరణ మార్పుల వల్ల వచ్చేటువంటి తెగుళ్ళు మరియు చీడ పీడల నివారణ చర్యలు మరియు జాగ్రత్తల గురించి వివరించారు.

**వివరాలు:**

**ఆకుమచ్చ తెగులు :** తేమతో కూడిన వాతావరణం, అధిక వర్షాలు పడుతున్నప్పుడు ఈ తెగులు ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు సోకితే ఆకులపై గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కొన్ని రోజులకు ఆకులు పండుబారి రాలిపోతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. ం 1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ లేదా 2 గ్రా. పోషామైసిన్ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తామర పురుగులు..**

రెక్కల పురుగులు ఆకుల అడుగుభాగాన చేరి రసాన్ని పీల్చడం వలన ఆకుల అంచులు పైకి ముడుచుకుంటాయి. ఆకులు, పిందెలు రాగి రంగులోకి మారి పూత, పిందె నిలిచిపోతుంది. దీని నివారణకు ఎకరానికి 300 గ్రాములు ఎసిఫేట్ లేదా 400 మిల్లీ లీటర్లు ఫిప్రోనిల్ లేదా స్పైనోశాడ్ 75 మిల్లీ లీటర్లు ఆకులు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి..

**కింది ముడుత (తెల్లనల్లి):**

తెల్లనల్లి పురుగులు ఆకుల రసాన్ని పీల్చడం వల్ల ఆకులు కిందికి ముడుచుకొని తిరగబడిన పడవ ఆకారంలో కనబడుతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారుతాయి. మొక్క ల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్దకడుతాయి. దీని నివారణకు ఎకరానికి డైకోఫాల్ ఒక లీటరు లేదా నీళ్లతో కరిగే గంధకం 600 గ్రాములు పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్ మందులు వాడకూడదు. నత్రజని ఎరువులను తగ్గించాలి. పైముడుత, కింది ముడుత ఉధృతి ఒకేసారి గమనిస్తే ఉధృతిని బట్టి ఎరానికి జోలోన్ 400మి.లీ. లేదా పెగాసెస్ 300 గ్రాములు లేదా క్లోరిఫెనాపైర్ 400 మి.లీ. పిచికారీ చేసుకోవాలి.

**పేను బంక..**

పేనుబంక లేత కొమ్మలు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చడం వల్ల పెరుగుదల తగ్గిపోతుంది. తీయ్యటి పదార్థాన్ని విసర్జించటం వలన చీమల్ని ఆకర్షిస్తుంది. ఆకులు, కాయలు నల్లటి మసిపూసినట్లుగా మారిపోతాయి. నివారణకు ఎకరానికి మిథైల్‌డెమటాన్ 400 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 300 గ్రాములు చేయాలి. పిల్ల పురుగులు, మొగ్గలు, పూత, పిందెలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది.. సరైన సమయంలో దీన్ని కనిపెట్టి నివారణ చర్యలు చేపట్టాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నవీన్ , ఉద్యాన అధికారి లావణ్య , రైతులు ధనరాజ్ మరియు వినోద్ పాల్గొన్నారు.

# “ద ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు” బాబా నాయక్‌కి గౌరవం






**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం గారకుంట తండాకు చెందిన జి. బాబా నాయక్‌కు “ది ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు %-% 2025” లభించింది. సమాజసేవలో ఆయన చూపిస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ అవార్డు అందించినట్లు ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. బాబా నాయక్ మాట్లాడుతూ, “సమాజ సేవే నా జీవన లక్ష్యం. నాకు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి” అని అన్నారు. పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, 2017 నుంచి ఇప్పటి వరకు 29 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. అలాగే, అవసరమైన వారికి రక్తం అందించే దిశగా ప్రత్యేక సౌజన్య బృందాన్ని ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు వెయ్యిమందికి పైగా రక్తదానం చేయించారని వివరించారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే రక్త బాంధవుడిగా సమాజానికి సేవలందిస్తున్న ఆయనను తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. ఈ అవార్డును హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య, దైవజ్ఞ శర్మ, వేములవాడ రాజకుమార్, మల్లెపూల వెంకటరమణ, తిరుపతి దొరయ్య గార్ల చేతుల మీదుగా బాబా నాయక్ స్వీకరించారు. బాబా నాయక్ మాట్లాడుతూ, “మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య గారి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం నా జీవితంలో మరపురాని క్షణం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, శ్రీధర్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. బాబా నాయక్ కుటుంబ సభ్యులు మోతిలాల్ నాయక్, హేమ్లా నాయక్, సుమన్ నాయక్, రాజు నాయక్, సామ్రాట్ అశోక చక్రవర్తి నాయక్, జితేందర్ నాయక్, నిఖిల్ నాయక్, నాగరాజు నాయక్, సాయి, సాయి చరణ్, చరణ్ రాజ్, లక్పతి, నాగేశ్వరరావు, భంగి, రాంలాల్, హర్షావర్ధన్, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాణాలను కాపాడి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని అందరూ

# కొత్తూరు మండలంలో మూడు లక్షల చేప పిల్లల పంపిణీకి ప్రణాళిక

## షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”

## మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ

## కొత్తూరు పట్టణంలోని సాయిరెడ్డి చెరువులో ఉచిత చేప పిల్లలు పంపిణీ

## చెరువులోకి 30 వేల చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే




**అక్షర విజేత షాద్నగర్ :** మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో సాయి రెడ్డి చెరువులో 30 వేల చేప పిల్లల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సాయి రెడ్డి చెరువులో 30 వేల చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ముదిరాజ్ బిడ్డలను మత్స సహకార శాఖకు మంత్రిగా నియమించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ గుర్తు చేశారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మొత్తం 46 లక్షల శివ పిల్లలను పంపిణీ చేస్తారని ఈ సందర్భంగా సూచనప్రాయంగా తెలిపారు. అదేవిధంగా కొత్తూరు మండలంలో మూడు లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అన్ని వర్గాలను అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం నిధులు ఎంత ఖర్చైనా వెనకాడకుండా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. ఆరు గ్యారెంటీ లతోపాటు అనేక రకాల సంక్షేమాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రభుత్వాన్ని నడుపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో చేయలేని పనులన్నీ సంక్షేమ రూపంలో అనేక పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాసంక్షేమం ప్రభుత్వ ధ్యేయం గురించి గ్రామాల్లో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులతో పాటు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి



## పేదలందరికీ 24 గంటలు వైద్యం అందించాలి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేపట్టాలి.

## పేదల వైద్యానికి అధికబడ్జెట్ కేటాయించాలి.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

## జిల్లా కలెక్టర్, డి ఎం హెచ్ ఓ కు వినతి పత్రం సమర్పణ

## పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం....

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లిసైదులు డిమాండ్




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట కలెక్టరేట్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవని, పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో స్పష్టం అవుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు లు ఆరోపించారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు ఏరియా ఆసుపత్రుల లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస మౌలిక సమస్యలు పరిష్కారం కావడం లేదు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు త్రాగునీరు, కూర్చోవటానికి కుర్చీలు లేవన్నారు. ఏ ఒక్క ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం లేదన్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎక్స్ రే లేకపోవడంతో ప్రైవేటు ఎక్స్ రే సెంటర్లకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవలసిన పరిస్థితి వస్తుందన్నారు. అనేక ఆసుపత్రులలో డాక్టర్, స్టాఫ్ నర్స్, ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, అటెండర్, డేటా ఎంట్రీ ఆఫీసర్, ల్యాబ్, టెస్టులు వంటి సౌకర్యాలు లేవన్నారు. ప్రస్తుత పరిస్థితులలో అనేకమంది కిడ్నీ సమస్యతో డయాలసిస్ చేసుకోవడానికి ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రంగా ఉండవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అశుభ్రంగా ఉన్నాయన్నారు. అనేక ప్రాథమిక, సబ్ సెంటర్, అర్బన్ హాస్పిటల్, ఏరియా హాస్పటల్లో పిచ్చి చెట్లు, చెత్త చెదారం, మురికి గుంటలు, పాములు, తేళ్లు, కోతులు ఉన్నాయన్నారు. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శిధిలావస్థలోకి చేరుకున్నాయని నూతనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూలడానికిసిద్ధంగా ఉందన్నారు. మద్దిరాల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. సూర్యాపేట జిల్లాలోని మునగాల, మోతే, నేరేడుచర్ల, తిరుమలగిరి, అర్వపల్లి మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు గా అభివృద్ధిచేయాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీసం అన్ని రకాల మందులు దొరకటం లేదన్నారు. సరిపడా మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడంతో డాక్టర్ బయట కి రాస్తున్నారని దీంతో పేదలు మందులు కొనుక్కోలేక మృత్యువాత పడుతున్నారని అన్నారు. మందుల కొరతను నివారించి అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో దొరికేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కేవలం 6 బెడ్స్ మాత్రమే ఉన్నాయని, ప్రతి కేంద్రంలో 50 పడకలు ఏర్పాటుచేసి 24 గంటలకు వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు జిల్లాలో అనేకమంది కుక్క, కోతి కాటుకు గురై ఉన్నారని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రేబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉండటం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన రేబిస్ వ్యాక్షన్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 21 మంది కాంటిజెన్స్ వర్కర్స్ పనిచేస్తున్నారని వారికి గత ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నారని, వారికి ప్రభుత్వం తక్షణమే వేతనం మంజూరు చేయాలన్నారు. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది కలిసి సమావేశాలు చేసుకోవడానికి కనీసం మీటింగ్ హాల్ లేకపోవడంతో చెట్ల కింద సమావేశాలు చేసుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మీటింగ్ హాల్ నిర్మాణానికై నిధులు మంజూరు చేయాలన్నారు. మునగాల మండల కేంద్రంలో గతంలో పోస్టుమార్టం కేంద్రం ఉండేదని ప్రస్తుతం మునగాలలో పోస్టుమార్టం కేంద్రం లేకపోవడంతో జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగి మృతి చెందినప్పుడు పోస్టుమార్టంకు కోదాడకు వెళ్ళవలసి వస్తుందన్నారు. ప్రభుత్వం తక్షణమే మునగాల మండల కేంద్రంలో పోస్టుమార్టం కేంద్రాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్వి నందాలాల్ పవర్ కు, డిఎంహెచ్ ఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, సోమపంగు జానయ్య, పోసనబోయిన హుస్సేన్, మిట్టపల్లి లక్ష్మి, గుంజ వెంకటేశ్వర్లు, కడెం కుమార్, పేరుమాండ్ల రాజారావు, అంజపల్లి లక్ష్మయ్య, కొండమీది రాములు, ఆరే రామకృష్ణారెడ్డి, బచ్చల కూర రాందాస్, దేవరకొండ యాదగిరి, బొప్పాని సులేమాన్, షేక్ జహంగీర్, ఇట్ట మల్ల స్టాలిన్, గుర్రం గోపాల్ రెడ్డి, కంచు గట్ల శ్రీనివాస్, షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులవి ఓట్లు కావా.?

## మమ్మల్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పార్టీ

## భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్




**అక్షర విజేత గోపాల్పేట ,రేవల్లి :** బుధవారం భారతీయ జనతా పార్టీ గిరిజన మూర్చ నాయకుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగినటువంటి ఐకెపి సెంటర్ ఓపెనింగ్ కి కాంగ్రెస్ పార్టీ పాతతాండ గ్రామపంచాయతీలో ఐకెపి సెంటర్ను ఓపెన్ చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు కుట్ర చేయాలని అదే విధంగా గోపాల్పేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశిల రెడ్డి గిరిజన బిడ్డల మీద ఒక కుట్ర కారణంగా రూట్ మ్యాప్ విషయంలో కేశంపేట గ్రామంలో ఐ కెపి సెంటర్ ను ఓపెన్ చేయడం జరిగింది. కానీ పాత తాండ గ్రామపంచాయతీలో ఐకెపి సెంటర్ ఓపెన్ చేయలేకపోవడం అదొక కుట్ర జరుగుతుందని అదేవిధంగా మా ఓట్లు కావా ఎందుకు మాకు ఇంత అన్యాయం మాపై కుట్ర ఎందుకు అని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకుడు తిరుపతి నాయక్ డిమాండ్ చేయడం జరిగింది.

# జాగృతి హోర్డింగుల తొలగింపుపై ఆగ్రహం ప్రజా సమస్యలపై ప్రశ్నించడం తప్పా

## కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.

## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



**అక్షర విజేత, చేవెళ్ల :** ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పాఅని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి ప్రశ్నించారు. బుధవారం విలేఖరులకు అందజేసేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నల్గొండలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హోర్డింగులు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు రాత్రికి రాత్రే తొలగించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది కేవలం పోస్టర్ల తొలగింపు మాత్రమే కాదు, ప్రజా అభిప్రాయాన్ని అణచివేయాలనే రాజకీయ దుర్మార్గం అని పాండురంగారెడ్డి మండిపడ్డారు. జాగృతి జనం బాటకార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం జరుగుతుండగా, ఆ హోర్డింగులు ఏర్పాటు చేయడంలో తప్పేముంది అని ప్రశ్నించారు. ఈ దుశ్చచర్య వెనుక మంత్రి కోమటిరెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది న్యాయసూత్రాలను తుంగలో తొక్కిన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒకవైపు ప్రభుత్వ నిధులతో అధికార పార్టీ నేతల పోస్టర్లు ఎక్కడపడితే అక్కడ పెట్టడం, మరోవైపు ప్రజా కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలు కూడా భరించలేకపోవడం ఇదేనా ప్రజాస్వామ్య స్వేచ్ఛ అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష స్వరాన్ని అణగదొక్కడం అధికార దుర్వినియోగం కాదా ప్రజల ఆలోచనలను వినడం నేర్చుకోవాలి అదే నిజమైన ప్రజాస్వామ్యం అని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

# గోపాల్పేట మండల కేంద్రంలో ఆటోను ఢీకొట్టిన బైక్

## ఆటో డ్రైవర్, ఓ మహిళ కు తీవ్ర గాయాలు,



**అక్షర విజేత గోపాల్పేట్ ,రేవల్లిబీ :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు గల ప్రధాన రహదారిలో ఆటోను బైకు ఢీ కొట్టిన ఘటన బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు గోపాల్పేట మండల కేంద్రం నుండి ఏదుట్ల గ్రామానికి వెళుతున్న ఆటోను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు బలంగా బైక్ ఢీకొనడంతో ఆటో డ్రైవర్ కి ఆటోలో కూర్చున్న మరో మహిళకు తీవ్ర గాయాలు అయినట్లు సమాచారం దీంతో స్థానికులు అంబులెన్స్ కు అలాగే దగ్గర్లో ఉన్న పోలీసులకు సమాచారం ఇచ్చి ఆటో డ్రైవర్, ఆ మహిళని అంబులెన్స్ సహాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ భవన నిర్మాణమునకు రూ 10,116లు అందజేత....




**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణ నిధికి గంగిడి మాధవరెడ్డి రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాలు రూ.10,116లు అధ్యక్షులు కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ,అంకం చంద్రమౌళి,పంగునూరు లింగయ్య అందజేసినారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం దేవరకొండ కార్యవర్గం పెన్షనర్స్ అందరి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం చేస్తున్నారు, భవన నిర్మాణం కొరకు వారి శ్రమని వెలకట్టలేము అన్నారు. సంఘం అధ్యక్షులు, కార్యదర్శి మాట్లాడుతూ మా సభ్యుల ఆర్థిక సహకారంతోనే భవన నిర్మాణం చేపట్టినాము. త్వరలో పూర్తిచేసి వాడుకలోకి తెస్తాము అన్నారు. ఈ కార్యక్రమం లో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, తాడూరు సత్యం,అలంపల్లి శ్రీనివాసులు, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య,కర్నాటి సత్యనారాయణ, లక్ష్మనాచారి తదితరులు పాలుగోన్నారు.

# విజన్ సంస్థ సమక్షంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ( వీసీపీసీ) ఏర్పాటు



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/నర్వ :** నర్వ మండలం రాంపూర్ గ్రామంలో విజన్ ఆర్గనైజేషన్ సమక్షంలో గ్రామ కార్యదర్శి భట్టుమూర్తి గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకోవాలని,బాల్య కార్మికులు లేకుండా చేయాలని,కమిటీ కీలకం గా పనిచేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ కమ్యూనిటీ మొబైలైజర్ చుక్క రమేశ్ మాట్లాడుతూ గ్రామం లో ఎటువంటి బాల్య వివాహాలు జరగొద్దని వాటికి గల శిక్షలు జరిమానాల గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ కమిటీ సమిష్టి సహకారంతో బాల్య వివాహ,బాల్య కార్మిక రహిత గ్రామం గా నిలపాలని కోరారు. బాల్య వివాహాలు,బాల కార్మికుల సమాచారం తెలిస్తే వెంటనే 1098 అనే చైల్డ్ హెల్ప్ లైన్ కు లేదా డయల్ 100 (పోలీస్) కు తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ఎ ఎ% ఖాదర్ , అంగన్వాడీ టీచర్ బాలసుధ ,ఆశ వర్కర్ అనసూయ, పంచాయతీ కార్యకర్తలు, స్థానిక మతపెద్దలు,గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

## హనుమకొండ జిల్లా కార్యవర్గం



**అక్షర విజేత: హణమకొండ :** బుధవరం రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హనంకొండ జిల్లా కార్యవర్గ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ గారిని కలిసి డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా హనంకొండ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రియంబర్స్మెంట్ బకాయిల సమస్య కారణంగా అనేకసార్లు కళాశాలను డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్ బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది అలానే వరదల కారణంగా కూడా కళాశాలలను మూసి వేయడం జరిగింది కావున డిగ్రీ విద్యార్థుల సిలబస్ ఇంకా పూర్తికాలేదు ఇలాంటి సమయంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉంటుందని కావున యూనివర్సిటీ అధికారులు పరీక్షలను వాయిదా వేసి వారికి సిలబస్ పూర్తిగా చదువుకునే సమయాన్ని ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు బీక్షిత్ రెడ్డి ఆకాష్ నందు ప్రసాద్, కిషోర్ ప్రశాంత్, తరుణ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలల్లో పిల్లలను పనుల్లో పెట్టుకోవద్దు



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/మక్తల్ :** జక్లేర్ గ్రామ సమీపంలోని పలు ఇటుక బట్టిలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఇటుక బట్టీలలో మౌలిక సదుపాయాలు అయిన పాఠశాల,ఆట వస్తువులు, ప్రథమ చికిత్స ఉండాలని ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించే బాధ్యత బట్టి యజమానులదని జిల్లా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాల లోపు పిల్లలతో పనులు చేయిస్తే బట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ సిబ్బంది శ్రావణ్ కుమార్, సంతోష,బట్టి యజమానులు కార్మికులు పాల్గొనడం జరిగింది...

# మహా రుద్ర యాగ మహొత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**అక్షర విజేత:హణమకొండ/పరకాల :** బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నవంబర్ 17వ తారీకు (సోమవారం) నాడు నిర్వహించనున్న మహా రుద్ర యాగ ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి, ఫైర్ సేఫ్టీ,అన్నదానం,వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.కావున భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహొత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మహేశ్వరంలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో డ్రైనేజీ పనులు ప్రారంభించిన. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్ . మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి . ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్రేల రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . సేవాదళ్ నియోజకవర్గం అధ్యక్షులు గదగుటి హరికృష్ణ ముదిరాజ్ . కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్ . గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగళ్ళ లాజర్ . జంగయ్య,నాయకులు ఏపూరి నరసింహ . పి దేవేందర్ . ఏం ప్రసాద్ . సేవియా నాయక్ . ప్రసాద్,చంద్రయ్య, సంకయ్య, రాములు, నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు,

# పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి:బారి అశోక్ కుమార్










**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గత కొద్ది సంవత్సరాలుగా పేరుకుపోయిన పెండింగ్ 8500కోట్ల రూపాయల రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (%టూా%)రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు చలో కలక్టరేట్కు నిరసన ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బారి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో విద్యార్థి,నిరుద్యోగులదే కీలకపాత్ర అని స్వయానా ముఖ్యమంత్రి ప్రకటించి ఇప్పుడు వారినే మోసగించడం నైతికం కాదన్నారు.రియంబర్స్మెంట్ బకాయిలు విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకంగా మారుతున్నాయని వాపోయారు.వెంటనే పెండింగ్ ఫీజ్రియం బర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయకపోతె లక్షమంది విద్యార్థులతో రాష్ట్ర రాజధానని ముట్టడిస్తామన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పిన కాంగ్రెస్ దంబా ప్రచారానికే పరిమితమై, నిరుద్యోగులను ధగా చేస్తూందన్నారు .ప్రభుత్వం ఇంకా విద్యార్థులను,నిరుద్యోగులను వంచించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.నిరసన ప్రదర్శన అనంతరం విద్యార్థి నాయకులు ఎఇఒ గారికి వినతిపత్రం అందించారు,ఈ కార్యక్రమంలో.. విద్యార్థి జేఏసీ నేతలు తగుళ్ళ జనార్ధన్, పోలోజు మహేష్,%టూా% జిల్లా ఇంఛార్జి మడ్డిపల్లి సాయి, రాజబోయిన సుమన్,నారబోయిన లోకేష్ ,రత్నావత్ సాయి, గాయం రఘు, తండువేణు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత







## ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లను రికవరీ

## వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్

**అక్షర విజేత ఖమ్మం :** పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను (సి ఇ ఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసిబాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామానుజ%శీ% తెలిపారు. పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమాని కి ఇబ్బంది కలుగుతుంది,పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.

**ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...**

సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు సెయిర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారంతెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇన్చార్జి హేమనాథ్ , టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.

# తొలి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సన్షైన్ బోన్, జాయింట్ ఇనిస్టిట్యూట్

## వైద్య రంగంలో ఆధునిక టెక్నాలజీని తీసుకువస్తామన్న డాక్టర్ ఏవి గురవారెడ్డి

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** వైద్యరంగంలో ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ కిమ్స్ గ్రూప్ అగ్రగామిగా ముందుకు సాగుతోందని కిమ్స్ గ్రూప్ ఆఫ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.భాస్కర్ రావు తెలిపారు. కిమ్స్ సన్ షైన్ లో భాగమైన సన్షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు జాయింట్ రీప్లేస్మెంట్ భాగంలో భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి తెలిపారు. బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మెడికల్ పరికరాలను అందిస్తున్న స్ట్రైకర్ కంపనీ మ్యాకో రోబోతో (రోబోటిక్ అసిస్టెడ్) జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు పదివేలకు పైగా శస్త్రచికిత్సలను నిర్వహించడం, హాస్పిటాలిటీ, రీసెర్చ్ పేపర్లు అందజేయడం వంటి విషయాలను పరిగణలోకి తీసుకొని సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందజేసినట్లు స్ట్రైకర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ అమన్ రిషి తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్ట్రైకర్ కంపెనీ సన్షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని డాక్టర్ గురవారెడ్డి స్పష్టం చేశారు.ఈ సెంటర్లో చేసిన మోకాలు, హిప్ సర్జరీలు, హాస్పిటాలిటీ, టీం వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్ల ఆధారంగా దేశంలోనే కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ కు ఈ అవార్డును మొట్టమొదటిగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం తెలుగు రాష్ట్రాలకే కాదు హైదరాబాద్ కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని, రీసెర్చ్ మరింత ముందుకు వెళ్లడంతో పాటు పేషెంట్స్ కు మరింత ఖచ్చితమైన, నాణ్యమైన వైద్యసేవలను అందిస్తామని తెలిపారు. స్ట్రైకర్ కంపెనీతో ఉన్న అనుబంధంతో మునుముందు టెక్నాలజీని మరింత అందుబాటు ధరల్లో ఉండే విధంగా తీసుకువస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రోబోటిక్ అసిస్టెంట్ శస్త్రచికిత్సల వల్ల కలిగే




ప్రయోజనాలను డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ కుషాల్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కుషాల్, డాక్టర్ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'స్త్రీ స్వాభిమాన్-మెన్స్ట్రుయల్ హైజీన్ అండ్ డిగ్నిటీ ఇనిషియేటివ్ " కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య












**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలం గాంధీ నగర్ గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల విద్యాసంస్థలో గివ్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్త్రీ స్వాభిమాన్ -మెన్స్ట్రుయల్ హైజీన్ అండ్ డిగ్నిటీ ఇనిషియేటివ్" కార్యక్రమాన్ని బుధవారం స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, గౌరవం కోసం ప్రభుత్వం, సేవా సంస్థలు చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలుఅభినందనీయమని అన్నారు.రుతుక్రమం ఒక సహజ శాస్త్రీయ ప్రక్రియ, దీని గురించి సిగ్గు పడాల్సిన అవసరం లేదన్నారు.ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన పెంచుకున్నప్పుడే బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని తెలిపారు. ప్రతి అమ్మాయి నమ్మకంగా ఎదగాలని, అవసరమైనప్పుడు వైద్య సలహాలు తీసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. స్కూల్ స్థాయిలోనే ఆరోగ్య జాగ్రత్తలు, హైజీన్ అలవాట్లు పెంపొందేలాఇలాంటి కార్యక్రమాలు విస్తరించాలన్నారు. 2016 నుండి ప్రభుత్వ పాఠశాలు, రెసిడెన్షియల్ స్కూల్స్లోతాను మెన్స్ట్రుయల్ హైజీన్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. బాలికల కోసం సానిటరీ హైజీన్ కిట్ల పంపిణీ, అవగాహన వర్క్షాప్లు నిర్వహించినందుకు గివ్ ఫర్ సొసైటీ సభ్యులను ఎంపీ డాక్టర్కడియంకావ్య అభినందించారు. అనంతరం విద్యార్థినిలకు సానిటరీ హైజీన్ కిట్లను ఎంపీ డాక్టర్ కడియం కావ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి డబ్ల్యూ ఓ మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, ప్రిన్సిపల్ స్వప్న, గివ్ ఫర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూజసామాగ్రి, టెంకాయలు విక్రయించేందుకు బహిరంగ వేలం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు టెంకాయలు, పూజ సామాగ్రి విక్రయించేందుకు నవంబర్ 21న బహిరంగ వేలం పాట ఉంటుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి దేవరశెట్టి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా కొబ్బరి కాయలు,పూజ సామాగ్రి విక్రయించేందుకు టెండర్ ఉంటుందని, ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఒక గంట ముందు 5వేల రూపాయలు ధరావత్తు సొమ్ము నగదు రూపంలో చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని, అయితే వేలం దక్కించుకున్న వారు కాకుండా మిగతా సభ్యులందరికీ ధరావత్తు సొమ్ము వెంటనే తిరిగి ఇవ్వబడుతుందని అన్నారు. బహిరంగ వేలం పాట 21 నవంబర్ 25 న శుక్రవారం ఉంటుందని వేలం పాట కాలపరిమితి 01 డిసెంబర్ 25 నుండి 30 నవంబర్ 26 వరకు సంవత్సర కాలం ఉంటుందని తెలిపారు. వేలం పాటలో పాల్గొన దల్చిన వ్యక్తులు మరిన్ని వివరాల కొరకు ఆలయ ఈవో అధికారి 9866142822 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# గంగుల గోవర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేపా భాస్కర్ రెడ్డి






**అక్షర విజేత మహేశ్వరం :** మహాత్మా గాంధీ లా కలశాల ఛైర్మెన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంగుల గోవర్ధన్ రెడ్డి,జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పూన్న గణేష్ నేత గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, యువజన నాయకులు, పిట్ట హరినాథ్ రెడ్డి,గట్ల రవీంద్ర, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత,బొడ్డుపల్లి మహేందర్, పగడాల ఎల్లయ్య, లింగా స్వామి గౌడ్, జంగారెడ్డి,దుబ్బాక శేఖర్, జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,అక్బర్, కళ్యాణ్, పెద్దవూర సైదులు, నబి,శశి యాదవ్, డాక్కిర్ నాయక్, మహమ్మద్,పటేల్, షఫీ,శ్రవణ్, శ్రీధర్, శ్రీనాథ్, కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ ఆలయంలో వైభవంగా శివపార్వతుల కల్యాణం..

## కల్యాణం లో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామ సమీపంలో గల ప్రసిద్ధిపుణ్య క్షేత్రం శ్రీకొండపోచమ్మ ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలను గత మూడు రోజులుగా అత్యంత వైభవంగా జరిగాయి. మొదటిరోజు గణపతి పూజ, పుణ్యాహ వాచనము,అఖండ దీపస్థాపన, ఋత్విగ్వరణము, మండపారాధన దేవతల పూజలు జరిగాయి. రెండవ రోజు సంపూర్ణ చండీ హెూమము ఉత్సవాల్లో చివరి రోజైన బుధవారం పూర్ణాహుతి కార్యక్రమం శివపార్వతుల శాంతి కల్యాణా%శీ% వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ నిర్వాహకులు మాజీ సర్పంచ్ రజిత రమేష్, ఈఓ రవి కుమార్, ఆలయం చైర్మన్ అనుగీత,ఆలయం డైరెక్టర్లు సమక్షంలో కనులపండువగ నిర్వహించారు. సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ కళ్యాణ మహెూత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగిందని అమ్మవారి దీవెనలు ప్రజల అందరికీ కరుణ కటాక్షాలు ఉంటాయని అన్నారు. చివరి రోజు అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తీగుల్ నర్సాపూర్ గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు స్వామి, దేవాలయం డైరెక్టర్లు రామ్ రెడ్డి,కోట ఆశయ్య,నరేష్,పోకల నర్సింలు,గడ్డం రాజు,మంగి కిషన్,గుండు లక్ష్మణ్,అనసూయ నర్సింలు, ఆగమాళ్ళు,జుర్రు రాజు,దేవాలయం సిబ్బంది అర్చకులు కనకయ్య, తిరుపతి, ఐలయ్య, లక్ష్మణ్,సుధాకర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొత్త కుర్మ సత్తయ్య





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను బుధవారం ముఖ్య అతిథిగా టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య హాజరై ప్రారంభించారు. రైతు సోదరుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించిన సత్తయ్య, వరి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు తగిన ధర, సమయానికి చెల్లింపు, సౌకర్యవంతమైన ధాన్యం సేకరణ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు ధైర్యంగా తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం డిసిఎంఎస్ ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంలో పలువురు రైతు సోదరులు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు, మండల్ స్థాయి అధికారులు, డీసీఎంఎస్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మంచాల చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మాస్టర్ ఆఫ్ లా లో బంగారు పథకాన్ని అందుకున్న ఓరుగల్లు బిడ్డ - కలకోల అనిల్

## న్యూఢిల్లీ వేదిక పై అనిల్ కు గోల్డ్ మెడల్ సత్కారం




**అక్షర విజేత,హనుమకొండ :** ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేసినందుకు న్యూఢిల్లీ లో వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్ కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులైన కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుక వారి ఆనందానికి హద్దులు లేకుండా సంబరపడ్డారు. ఈ సందర్భంగా తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గ్రామస్తులంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉ ద్విఘ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025న న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు ఆయనకు సత్కారం చేయనున్నాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగిపోయారు. ఇది జీవితంలో మరిచిపోలేనిది అంటూ ఉద్విగ్న భరితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్గా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ సంక్షేమ వారోత్సవాలు జయప్రదం చేయండి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా పాలనాధికారి పిలుపు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా వారోత్సవాల పోస్టర్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల వారోత్సవాల కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు రాంబాబు , ప్రధాన కార్యదర్శి ఎంఏ హమీద్ ఖాన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు గడ్డం నరసయ్య , సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ను విమర్శించడం పై మందలిస్తే చర్యలా

## ఎమ్మెల్యే ను విమర్శించడం ఎంతవరకు సబబు

## వెంటనే బహిరంగంగా ఎమ్మెల్యే కి క్షమాపణ చెప్పాలి

## బీసీ ల భవిష్యతె మా లక్ష్యం

## అవసరానికి వాడుకొనే వారితో మాకు పనిలేదు

## బీసీ లను సంఘటితం చేయడమే మా ముందున్న కార్యాచరణ షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప.





**అక్షరవిజేత,షాద్నగర్ :** బీసీ సేన సంఘం నియోజకవర్గం అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అధ్యర్యంలో బుధవారం బీసీ సేన సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం లో కత్తి చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ బీసీ సేన సంఘం భవిష్యత్ కార్యాచరణ,నియమ నిబంధనలు తదితర అంశాలపై చర్చించడానికి సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చౌదర్ గూడ మండలం బీసీ సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ విమర్శలు చేసిన సందర్భంగా సంఘంసభ్యులు మందలిస్తే వారిపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు కరెక్ట్?, ఒక మహిళా అధ్యక్షురాలు అయి ఉండి స్థాయి ని మించి మాట్లాడొద్దని తెలిపినందుకు చర్యలా? వెంటనే బహిరంగంగా ఎమ్మెల్యే కి క్షమాపణ చెప్పాలి.బీసీ సేన సంఘం సభ్యులతో చర్చించకుండా బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్కా కృష్ణ సంఘం సభ్యులపై చర్యలు తీసుకోవడం సరైంది కాదని అందర్నీ కలుపుకొని పోయి బీసీ లను చైతన్యవంతులను చేసి వారిని ఏకతాటిపై తేవాల్సింది పోయి చిన్న చిన్న అంశాలపై చర్యలు తీసుకోవడం సమంజసం కాదని అన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, జమాల్పూర్ చందూలాల్, రఘు, నరేందర్, బాస వరలక్ష్మి,నియోజకవర్గ యువజన అధ్యక్షుల పాలాది శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, ఉద్యమ కారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేకల వెంకటేష్ మరియు జిల్లా రిపోర్టర్ జివ్వ సుధాకర్, నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డమీద రమేష్,నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, వేలూరి వసంత, మమత,ఫరూక్నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ, ఫరూక్నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి,ఫరూక్నగర్ బుజ్జమ్మ, సింధూర, అనిత, సరస్వతి, మీడియా ఇన్చార్జ్ నరసింహులు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ రైతులకు వెంటనే చెల్లించాలి..

## మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్..



**అక్షర విజేత, పెద్దశంకరంపేట్:** పెద్ద శంకరంపేట్.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెండు పంటలు పండించిన వారికి 500 బోనస్ చెల్లించలేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం రవి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. మండల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవదుర్గ మాత ఆలయ 5వ వార్షికోత్సవం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నవదుర్గ మాత ఆలయం 5వ వార్షికోత్సవ మహెూత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన మహా పూజలు, హెూమాలు, అలంకరణలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసలు కురిపించిన వారు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, స్థానిక ప్రజలు, మహిళలు, యువతులు పెద్ద ఎత్తున హాజరై దేవీదర్శనం చేసుకున్నారు. భక్తి నమ్మకాలు, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యత ప్రతిఫలించిన ఈ వేడుక అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా చైర్మన్ అలుక కిషన్ మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఆలయం ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి సాధించిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్ని భక్తులు, అధికారులు,కమిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్, కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, సహాధ్యక్షులు చిట్టి నారాయణ, ఖజానాదారు సత్యనారాయణ, సభ్యులు ఉమా కిరణ్, సత్యం, గంధం వెంకటేశ్వర్లు, పెద్దోళ్ల నాగరాజు తదితర కమిటీ సభ్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోండి

## చిగురుమామిడి ఎస్.ఐ సాయి కృష్ణ



**అక్షర విజేత: చిగురుమామిడి :** నవంబర్ 15వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి సబ్ ఇన్స్పెక్టర్ సాయి కృష్ణ అన్నారు. పంతాలు, పట్టింపులకు పోకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అదాలత్లో పాత కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల పంచాయితీలు, బ్యాంకు రికవరీలు,చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, కొట్లాటలు, రోడ్డు ప్రమాదాల కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చన్నారు.పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైనదని, సమస్యలు పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని సూచించారు.

# శ్రీ శైలం స్వామి వారి సన్నిధిలో ముద్దం నర్సింహా యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీ శైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దర్శించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో కొలువైన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినట్లు అయన తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో నాయకులు అంజయ్య యాదవ్, కర్రె జంగయ్య, మోహన్ శర్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన కిషోర్ రెడ్డికి ప్రజల నుండి శు భాకాంక్షల వెల్లువ



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం డి పోచంపల్లి లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంత్ రావు మరియు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హాజరై కిషోర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మైనాంపల్లి హనుమంత్ రావు మాట్లాడుతూ బొంగునూరి కిషోర్ రెడ్డి యువతకు ఆదర్శంగా నిలుస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారని ప్రశంసించారు. సమాజంలో సేవాభావంతో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. యువత సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని, కిషోర్ రెడ్డి అందుకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఈ వేడుకలో స్థానిక ,మేడ్చల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, దుండిగల్ మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, ప్రజాప్రతినిధులు,అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నరు

# బ్రాండ్ అనే కేసీఆర్ పేరు పెట్టా






తాను పుట్టిపెరిగిన నేల. తనకు ఎత్తు పల్లాలు నేర్పిన నేల.. స్వరాష్ట్రంలో అతని కళ్లముందే పదేండ్లలో వందేండ్ల అభివృద్ధిని చూసిన నేల ఇది. ఈ తెలంగాణ వైభవంపై ఎప్పటికైనా ఒక అద్భుతమైన పాటను అందించాలనేది రాకింగ్ రాకేశ్ కోరిక. అది తన మొదటి సినిమాతోనే తీరిపోయింది. యూట్యూబ్ నుంచి సోషల్ మీడియా వేదికల వరకూ ఎక్కడ చూసినా 'పదగతులు స్వర జతులు.. పల్లవించిన నేల..' అన్న పాట ఉర్రూతలూగిస్తున్నది. ఈ పాట పుట్టినిల్లు 'కేసీఆర్' (కేశవ చంద్ర రమావత్) సినిమా అయితే, అందులో హీరో రాకేశ్. తక్కువ బడ్జెట్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నిర్మాత కూడా అతనే. ఈ చిత్రంలోని పాటలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఊపేస్తున్నాయి. తెలంగాణలోని మారుమూల గిరిజన తండాలోని లంబాడా సంస్కృతి మేళవింపులు, భావోద్వేగాలు కలగలసిన ఈ చిత్రం నేడు విడుదలైంది. ఈ సందర్భంగా

**రాకింగ్ రాకేశ్ 'జిందగీ'తో పంచుకున్న కబుర్లు ఆయన మాటల్లోనే..**

మాది వరంగల్. మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబం. మా అమ్మ వంటలు చేస్తుంటుంది. నాకు మిమిక్రీ అంటే చిన్నప్పటి నుంచే ఆసక్తి ఉండేది. పదమూడో ఏట నుంచే మిమిక్రీ చేయడం ప్రారంభించాను. కాకతీయ యూనివర్సిటీలో మిమిక్రీలో డిప్లొమా చేశాను. అమ్మ కష్టం చూడలేక మధ్యలోనే చదువు మానేసి కళారంగం వైపు అడుగులు వేశాను. 2007లో హైదరాబాద్‌లో అడుగుపెట్టాను. ఒక చిన్న ఆఫీసులో బాయ్‌గా పనిచేస్తూ మిమిక్రీ ఆర్టిస్టుగా నా అదృష్టం పరీక్షించుకున్నాను. మొదటిసారిగా దూరదర్శన్‌లో 'నవ్వుల్ నవ్వుల్' కార్యక్రమంలో మిమిక్రీ చేశాను. వెంట్రిలాక్విజం కూడా చేసేవాణ్ని. 2008లో ఈటీవీలో 'ఆంధ్రావాలా', జెమినీలో 'నవ్వుల సవాల్' కార్యక్రమాల ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యాను. పుట్టినరోజు ఈవెంట్స్‌లోనూ పాల్గొనేవాణ్ని. అలా సంపాదించిన డబ్బులు అమ్మకు పంపుతుండేవాణ్ని.

**ధన్‌రాజ్ పరిచయంతో..**

'ఆర్కే న్యూస్' చానెల్‌లో యాంకర్‌గా అవకాశం వచ్చింది. 'మా జూనియర్స్'లో 'వాగుడుకాయ' అనే షోలో వెంట్రిలాక్విజం ప్రదర్శించాను. ఆ సమయంలో కమెడియన్ ధన్‌రాజ్ అన్నతో పరిచయమైంది. తర్వాత నా జీవితమే మారిపోయింది. 2013లో 'జబర్దస్త్' మొదలైంది. అప్పుడు ధన్‌రాజ్ అన్న అదుర్స్ రఘు (రోలర్ రఘు)ని కలవమని చెప్పారు. రఘున్న టీమ్‌లోనే నాకు అవకాశం వచ్చింది. 13 ఎపిసోడ్ల తర్వాత ఆయన వెళ్లిపోయారు. మళ్లీ ఖాళీగా ఉన్న నన్ను ధన్‌రాజ్ అన్న చేరదీశారు. ఆయనతో కలిసి పనిచేశాను. కంటెస్టెంట్ నుంచి టీమ్‌లీడర్ వరకు నా ప్రయాణం మీరంతా చూసిందే! అయితే జబర్దస్త్‌లో కొత్తగా పిల్లలతో కామెడీ చేయించడం మొదలు పెట్టాను. దేశ, విదేశాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాను. ఇదంతా నా శ్రమను గుర్తించి, నాకు అవకాశం ఇచ్చిన వారి వల్లే సాధ్యమైంది. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పుకొంటున్నాను.

**అమ్మ కోరిక..**

జబర్దస్త్ సక్సెస్‌తో సినిమాల్లోనూ చిన్న చిన్న అవకాశాలు వచ్చాయి. మా అమ్మకు మాత్రం నేను హీరో అవ్వాలని ఉండేది. నావరకైతే సినిమాల్లో రాణిస్తే చాలు అనుకునేవాణ్ని. నాకు కథలు రాయడం, చెప్పడం, ఒక అంశాన్ని కొత్తగా ప్రజెంట్ చేయడం బాగా ఇష్టం. అందులో భాగంగానే 'కేసీఆర్' కథను అనుకున్నా. నా భార్య సుజాత ప్రోత్సాహంతో ఆ కథ ముందుకు వెళ్లింది. ఇది సినిమాగా రూపొందడానికి ఎందరో సహకరించారు. తనికెళ్ల భరణి గారు.. నా గురించి తెలిసి, ఒక్క రూపాయి తీసుకోకుండా నటించారు. స్క్రిప్ట్ విషయంలోనూ సహకారం అందించారు. ధన్‌రాజ్ అన్న చాలా సాయం చేశారు. మైమ్ మధు, తాగుబోతు రమేశ్, జోర్దార్ సుజాత, జబర్దస్త్ మిత్రులు ఇలా ఎందరో వెన్నుతట్టి నన్ను ప్రోత్సహించారు. సీనియర్ క్యారెక్టర్ ఆర్టిస్టు సత్యకృష్ణగారి కూతురు అనన్య కృష్ణన్ ఈ సినిమాలో హీరోయిన్. నేను వెళ్లి వారికి కథ చెప్పగానే వెంటనే ఒకే అన్నారు. లంబాడా ఆడబిడ్డలు ఎలా ఉంటారు, వారి మాట విధానం, ప్రవర్తన, సంప్రదాయాలు అన్నీ తను మాతోపాటు వచ్చి తెలుసుకుంది. ఇలా వీళ్లంతా కథను నమ్మి వచ్చారు.

**కేసీఆర్‌కు వీరాభిమాని..**

కేసీఆర్ అనే పదం.. స్వరాష్ట్రాన్ని కాంక్షించిన ప్రతి తెలంగాణ వ్యక్తి గుండెలో నిలిచిపోయింది. రాష్ట్ర సాధనకు ముఖ్యకారణం ఆయన. అంతేకాదు 'మాది తెలంగాణ' అని రొమ్ము విరుచుకొని చెప్పుకొనేలా రాష్ట్రాన్ని అగ్రపథాన నిలబెట్టారు. అటువంటి గొప్ప వ్యక్తికి.. ఈ సినిమాలోని 'ఛోటా కేసీఆర్' వీరాభిమాని. ఈ చోటా కేసీఆర్ అల్లరి చేస్తాడు, నవ్విస్తాడు, కవ్విస్తాడు, ఏడ్పిస్తాడు! మొదట నేను ఈ కథ పట్టుకొని చాలామంది చుట్టూ తిరిగాను. కొందరికి నచ్చలేదు. ఈ ప్రయాణంలో నేను మాత్రమే దీన్ని చేయగలను అనిపించింది. అలా ఈ సినిమా పట్టాలెక్కింది. 'గరుడవేగ' అంజిగారు ఈ సినిమాకు దర్శకత్వం, సినిమాటోగ్రఫీ చేశారు. వారి సహకారం మర్చిపోలేనిది. ఈ సినిమాలో మా కథే హీరో! ఇందులో లంబాడాల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, భావోద్వేగాలు అన్నీ ఉన్నాయి.

**ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంతోపాటు**

**అవార్డులూ గెలుచుకుంటుందని నమ్ముతున్నా!**

**అప్పుడే పిలుస్తారని అనుకోలేదు..**

మొదటిసారి కేసీఆర్ సార్‌ను కలిసినప్పుడు నాకు కలిగిన అనుభూతిని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విడుదలై, విజయవంతం అయ్యాక సార్ నుంచి పిలుపు వస్తుందనుకున్నా! కానీ.. ఈ సినిమాలో 'పదగతులు స్వర జతులు' అనే పాట విని ఆయన నన్ను పిలవడం ఆశ్చర్యం, ఆనందం కలిగించాయి. ఆ పాటలో కొన్ని పదాలను ఆయనే రీ కన్‌స్ట్రక్షన్ చేసి, మళ్లీ రాయించడం నాకు చాలా గొప్పగా అనిపించింది. ఆయనొక విజ్ఞాన గని. సార్‌ను చూస్తేనే ఒక ధైర్యం వచ్చింది. 'కేసీఆర్' అనే టైటిల్ ఎందుకు పెట్టాల్సి వచ్చిందంటే.. నేను తీస్తున్నది ఒక చిన్న సినిమా. కానీ, నా సినిమా ప్రత్యేకంగా ఉండాలని, అది ఒక కోహినూర్ వజ్రంలా అందరికీ గుర్తుండిపోవాలనే ఆశతో.. తెలంగాణ సాధకుడు కేసీఆర్ గారి పేరు కలిసి వచ్చేలా 'కేశవ చంద్ర రమావత్' అనే టైటిల్ పెట్టా. 'కేసీఆర్' అనేది ఒక పేరు మాత్రమే కాదు. అదొక బ్రాండ్. కొన్ని పేర్లు ప్రపంచాన్నే కుదిపేశాయి. వాటిల్లో ఒకటి కేసీఆర్. ఒక ఎన్టీఆర్, ఒక ఎంజీఆర్, ఒక ఏఎన్నార్.. ఒక కేసీఆర్. ఈ లోకల్ బ్రాండ్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఈ మూడు అక్షరాలు చాలా పవర్ ఫుల్.



**మొత్తం మార్చేసింది..**

నాకు అస్సలు ఇష్టంలేని పదం పెండ్లి. అలాంటిది సూజాత పరిచయంతో నా ఆలోచన్నీ మారిపోయాయి. అనుకోకుండా ఆమెతో పరిచయం, ప్రేమ, పెండ్లి అన్నీ మధురానుభూతులు. తను ఇప్పుడొక మంచి జీవిత భాగస్వామి. హెచ్‌ఎంటీవీలో ఆమె పని చేస్తున్నప్పుడు.. నన్ను ఇంటర్వ్యూకు పిలిచింది. అప్పుడు మా ఇద్దరి మధ్యా చిగురించిన స్నేహం.. అందమైన జీవితంగా రూపుదిద్దుకుంది. మాకు ఓ కూతురు. తన పేరు ఖ్యాతిక.

# నిప్పుకు చెద పట్టదు



తెలంగాణ ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూడలేక, ప్రత్యేక రాష్ట్రం వస్తే తప్ప మన కష్టాలు తీరవని కేసీఆర్ భావించారు. అందుకే ఆయన ఉద్యమంలో ముందు నిలబడి, ప్రజలను భాగస్వాములను చేశారు. తద్వారా యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూసింది. తెలంగాణ ఉద్యమాన్ని తన భుజాల మీదకి ఎత్తుకున్న మహా మనీషి కేసీఆర్. అంతటి మహా మనీషిపై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవాకులు చెవాకులు పేలుతుండటం అత్యంత ఖండనీయం. నిజానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజభోగాలు అనుభవిస్తున్న ఏ ఒక్క నాయకుడూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించలేదు. అసత్య ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టి అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేసీఆర్, కేటీఆర్‌లను టార్గెట్ చేసింది. ఎందుకంటే, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులకు కేటీఆర్ ఆ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తుండటమే కారణం. ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో కేటీఆర్ ప్రజల గొంతుకగా మారి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను గుర్తుచేస్తూ 420 హామీల లిస్ట్‌ను రిలీజ్ చేయడం, ప్రభుత్వాన్ని తరచూ ప్రశ్నిస్తుండటంతో ఆయన కాంగ్రెస్ పార్టీకి కొరకరాని కొయ్యలా మారారు. అధికారంలోకి వచ్చి నెల కూడా తిరగకముందే పౌర సరఫరాల శాఖలో రూ.వెయ్యి కోట్ల కుంభకోణంతో బోణీ చేసిన కాంగ్రెస్ బాగోతాన్ని కేటీఆర్ బట్టబయలు చేశారు. అమృత్ టెండర్ల పేరిట తన బామ్మర్దికి అడ్డగోలుగా దోచిపెట్టి రూ.2 వేల కోట్ల స్కాం చేస్తే దాన్ని బయటపెట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో పేదల కడుపు కొట్టి తమ జేబు నింపుకోవాలని చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు జరిగి నెల గడుస్తున్నా మోదీ భక్తులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించినందుకు కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీల చీకటి ఒప్పందాన్ని ప్రశ్నిస్తున్నందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట చేస్తున్న రూ.4 వేల కోట్ల స్కామ్‌ను ప్రజల ముందు పెట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. హైదరాబాద్‌కు తాగునీరు తీసుకువచ్చే ప్లాన్ పేరిట, ప్రాజెక్టు ప్లాన్ మార్చి ప్రజల సొమ్ము రూ.4 వేల కోట్లు కొట్టేయాలని చూస్తున్న రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగట్టినందుకు కేటీఆర్ టార్గెట్ అయ్యారు. ధాన్యం కొనాలంటూ నెలరోజులుగా కల్లాల వద్ద కర్షకులు పడిగాపులు కాస్తుంటే, సమీక్ష చేసి సమస్యను పరిష్కరించే సమయం సీఎం రేవంత్‌కు లేదు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో రోగాల పాలవుతుంటే వెళ్లి పరామర్శించే తీరికా ఆయనకు లేదు. కానీ అడుగడుగునా తన అవినీతిని, ప్రభుత్వ అసమర్థతను ఎండగడుతున్న కేటీఆర్‌ను వెంటనే ఏదో ఒక కేసులో ఇరికించి జైలు పాలు చేయాలని మాత్రం ఉత్సాహంగా ఉన్నారు. ఫార్ములా ఈ-రేస్‌లో ఎలాంటి అవినీతి జరగకపోయినా కేటీఆర్ మీద కేసు పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్ దగ్గరికి వెళ్లటానికి మాత్రం ముఖ్యమంత్రికి సమయం ఉన్నది. నాడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను తీసుకువచ్చేందుకు గాను అహర్నిశలు కృషిచేయడమే కేటీఆర్ చేసిన నేరమా? కేటీఆర్ ఒక ఉద్యమ నాయకుడు. ప్రజల పక్షాన పోరాడే తత్త్వం అతని రక్తంలోనే ఉన్నది. రేవంత్‌రెడ్డి ఎన్ని ఆరోపణలు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టాలని చూసినా కేటీఆర్ భయపడే వ్యక్తి కాదు. నిప్పుకు చెద పట్టదనేది ఎంత నిజమో కేటీఆర్ నిజాయితీపరుడనేది కూడా అంతే నిజం.

# నిధులిచ్చేదెవరు? పంపిణీ చేసేదెలా?

అజర్‌బైజాన్‌లోని బాకులో 196 దేశాలతో కూడిన కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాప్) 29వ సదస్సు ఇటీవల ప్రారంభమైన విషయం విదితమే. నవంబర్ 11న మొదలైన ఈ సదస్సు నవంబర్ 22 వరకు కొనసాగనున్నది. వాతావరణ మార్పులకు సంబంధించి పెట్టుబడుల సమీకరణే ప్రధానాంశంగా కొనసాగుతున్న ఈ సదస్సును 'క్లైమేట్ ఫైనాన్స్ కాప్' అని కూడా పిలుస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను 1.5 డిగ్రీలకు పరిమితం చేయడం, న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ ఆన్ క్లైమేట్ ఫైనాన్స్ (ఎన్‌సీక్యూజీ)కు భవిష్యత్తులో అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకోవడమే ఈ సదస్సు ప్రధాన లక్ష్యం. అయితే, సంపన్న దేశాల వాటా పెంచాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో నిధులు సమకూర్చేదెవరు? ఆ నిధులను ఎలా పంపిణీ చేయాలి? అన్నది ఇప్పుడు అందరి మెదళ్లను తొలుస్తున్న ప్రశ్న. భూతాప సమస్యను పరిష్కరించేందుకు గానూ కర్బన ఉద్గారాలను తగ్గించి, పర్యావరణ అనుకూల ఇంధనం వైపు మళ్లడం కోసం అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు సంపన్న దేశాలు ఏటా 100 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం ఇచ్చేలా 2009లో ఒప్పందం జరిగింది. అయితే, ఆ మొత్తం ఏ మాత్రం సరిపోవడం లేదని, ఆర్థిక సాయాన్ని ఏటా 1 ట్రిలియన్ డాలర్లకు పెంచాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. ఏటా 1-1.3 ట్రిలియన్ డాలర్లు లేదా 2030 నాటికి 5-6.9 ట్రిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయం అందించాలని అరబ్ దేశాలతో పాటు ఆఫ్రికన్ గ్రూప్ దేశాలు సూచిస్తున్నాయి. కానీ, అభివృద్ధి చెందిన దేశాల వాదన మరోలా ఉన్నది. ఆయా దేశాల్లో నెలకొన్న ఆర్థికపరమైన ఇబ్బందులను అవి ఎత్తిచూపుతున్నాయి. చైనా సహా గల్ఫ్ దేశాలు కూడా ఆర్థిక సాయం చేసే దేశాల పరిధిలోకి రావాలని అభివృద్ధి చెందిన దేశాలు వాదిస్తున్నాయి. 22 వేల డాలర్ల కంటే ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశాలు కూడా నిధులు ఇవ్వాలని స్విట్జర్లాండ్ కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చింది. ఒకవేళ ఈ ప్రతిపాదన ఆమోదం పొందితే రష్యా, సౌదీ అరేబియా, చైనా తదితర దేశాలు ఆర్థిక సాయం చేయాల్సి ఉంటుంది. అత్యంత వేడి సంవత్సరంగా 2024 రికార్డు సృష్టించింది. ఐరోపాకు చెందిన కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ ఈ విషయాన్ని ధృవీకరించింది. భూతాప సమస్యలే అందుకు ప్రధాన కారణమని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇంటర్నేషనల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ప్రకారం.. భూతాపం కారణంగా 2014-2023 మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా 2 ట్రిలియన్ డాలర్ల మేర నష్టం వాటిల్లింది. 2021 గ్లోబల్ క్లైమేట్ రిస్క్ సూచీ ప్రకారం.. భూతాపం వల్ల ప్రభావితమయ్యే తొలి 10 దేశాల్లో భారత్ కూడా ఒకటి. 2100 నాటికి భారత్ తన జీడీపీలో ఏటా 3-10 శాతం వరకు నష్టపోనున్నట్టు ఒక అంచనా. అంతేకాదు, వాతావరణ మార్పుల కారణంగా మన దేశంలో 2040 నాటికి పేదరికం పెరుగుదల రేటు 3.5 శాతం పెరిగే అవకాశం ఉన్నది. వాతావరణ మార్పుల కారణంగా సంభవిస్తున్న విపత్కర పరిణామాలు కండ్లముందే కనిపిస్తున్నాయి. ఈ ఏడాది తెలంగాణలో జరిగిన విధ్వంసమే అందుకు తార్కాణం. రాష్ట్రంలోని 29 జిల్లాలను వరద ప్రభావిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. తుఫాన్, వరదల వల్ల జనజీవనం స్తంభించిపోయింది. 39 మంది మరణించారు. రూ.5,400 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. వ్యక్తిగత ఆస్తులకు జరిగిన నష్టం దానికి మూడింతలు ఉండొచ్చని ఒక అంచనా. భూతాప సమస్యను ఎదుర్కొనే క్రమంలో జీ 20 సభ్య దేశాలు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుంది. ఎందుకంటే, ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న గ్రీన్‌హౌస్ వాయువుల్లో సుమారు 80 శాతం ఈ దేశాల నుంచే వస్తున్నది. అ యితే, భూతాప సమస్యలను ఎదుర్కొనే క్రమంలో నిధుల సమీకరణ ఇబ్బందికరంగా మారుతున్నది. ఈ తరుణంలో వాతావరణ మార్పులను కొట్టిపారేసే డొనాల్డ్ ట్రంప్ తిరిగి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవడం ఆందోళనకరం. కాప్ 29 చర్చల సమయంలో ఒకే రకమైన ఆసక్తులున్న వివిధ దేశాలు ఒక గ్రూప్‌గా ఏర్పడి తమ వాణిని వినిపిస్తాయి. గ్రూప్ 77, చైనా, అభివృద్ధి చెందుతున్న దేశాలది ఒక సమూ హం. యురోపియన్ యూనియన్‌తో పాటు అభివృద్ధి చెందిన ఇతర దేశాలది ఒక జట్టు. అయితే, భూతాప సమస్యలను ఎదుర్కొనే విషయమై దేశాలతో పాటు పౌరులూ కీలకపాత్ర పోషించాలి. అప్పుడే భూతాప సమస్య పూర్తిగా సమసిపోతుంది.



# శీతాకాలం ఉత్సాహంగా తిందాం!

నిరుత్సాహపరిచే శీతగాలుల్లో ఉత్సాహంగా ఉండేందుకు కొన్ని ఎంపిక చేసిన ఆహారాలను తప్పక తీసుకోవాలి. చలికాలంలో ఉండే బద్ధకాన్ని వదిలించుకునేందుకు, చల్లటి వాతావరణంలో కలిగే జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉండేందుకు మీ డైట్‌లో ఈ మెనూ ఉండేలా చూసుకోండి.



**చేప కొవ్వు**

కొవ్వు అధికంగా ఉండే చేపలను వారానికి ఒకసారి తప్పకుండా తినండి. వీటిలో ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఒత్తిడి, ఆందోళన వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. ఒమెగా3 ఫ్యాటీ ఆమ్లాలు మెదడు చురుకుదనాన్ని ప్రభావితం చేసే న్యూరోట్రాన్స్‌మీటర్స్ పనితీరుని మెరుగుపరుస్తాయి. కాబట్టి బద్ధకంగా, నిరుత్సాహంగా ఉండేవాళ్లు కనీసం వారానికి మూడు సార్లు చేపల కూర తింటే మంచిది.

**ఆకు కూరలు**

ఆకుకూరల్లో ఉండే విటమిన్ బీ-9 (ఫోలేట్) మెదడులో సంతోషాన్ని కలిగించే సెరటోనిన్‌ని ప్రభావితం చేస్తుంది. పాలకూర, కాలే (లీఫ్ క్యాబేజ్)లతోపాటు మిగతా ఆకుకూరలు కూడా తినొచ్చు. ఆకుకూరల్లో యాంటి ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాబట్టి అన్ని రకాల ఆకు కూరలూ తీసుకునే ప్రయత్నం చేయాలి. అస్తమా, జలుబు, దగ్గు, గొంతునొప్పి తరచుగా బాధిస్తుంటే ప్రతి రోజూ ఏదో ఒక పూట ఆకుకూర ఉండేలా చూసుకోవాలి.

**మేలుచేసే బ్యాక్టీరియా**

జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పని చేయడం వల్ల సాధారణ అలర్జీలు దరిచేరవు. అంతేకాదు శీతాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు వ్యాధినిరోధ శక్తిని పెంపొందించుకోవాలి. ఇందుకోసం జీర్ణవ్యవస్థలో మేలుచేసే బ్యాక్టీరియా ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, పెరుగు, యోగర్ట్ తీసుకుంటే మంచిది.

**పుల్లని పండ్లే మేలు**

పండ్లు తింటే ఆరోగ్య మెరుగవుతుందనే అవగాహన అందరికీ ఉంది. అలాగే శీతాకాలంలో పుల్లని పండ్లు తింటే అలర్జీ (జలుబు, తుమ్ములు) వస్తుందనే అపోహ కూడా ఉంది. ఆ అలర్జీలను తగ్గించే, వ్యాధినిరోధకతను పెంచడంలో పుల్లని పండ్లకు మరేవీ సాటిరావు. పుల్లని ఫలరసాల్లో విటమిన్-సి అధికంగా ఉంటుంది. బత్తాయి, నారింజ ఫల రసాలను తరచుగా తాగుతూ ఉంటే శీతాకాలంలో బలుబు సమస్య రాదు.


**దుంపలు మరువొద్దు**

ఎక్కడికి పోయినా మన మూలాలు మరచిపోవద్దని చెబుతారు. ఆరోగ్య విషయంలోనూ అంతే. దుంప(వేర్లు)ల్లో కార్బోహైడ్రేట్‌లు పుష్కలంగా ఉంటాయి. పిండి పదార్థాలతోపాటు ఫైబర్ కూడా వీటిలో ఉంటుంది. క్యారెట్, బీట్‌రూట్, ఆలుగడ్డలు, చామగడ్డలు వంటి దుంపకూరల్ని తప్పక తినాలి.

**హెర్బల్ టీ**

శీతాకాలంలో వేడివేడి టీలు ఎక్కువగా తాగుతారు. పాలతో చేసిన టీ, కాఫీల కంటే హెర్బల్ టీలు తాగితే ఎక్కువ మేలు జరుగుతుంది. లెమన్ టీ, చామంతితో చేసిన టీ తాగితే ఆందోళన వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి. హెర్బల్ టీ తాగితే నాడీ వ్యవస్థ మెరుగవుతుంది. గురక సమస్య కూడా తగ్గుతుంది.

# పుట్టుకతోనే అన్న నాళం మూసుకుపోతే



పిల్లల పెంపకం

నేను ఇప్పుడు ఎనిమిదినెలల గర్భవతిని. నెలవారీ పరీక్షలన్నీ సక్రమంగానే చేయించుకున్నాను. బీపీ, షుగర్, థైరాయిడ్ లాంటి సమస్యలేవీ లేవు. ఇరవై వారాలప్పుడు చేసిన స్కాన్ బాగానే ఉంది. ఆ తర్వాత బేబీ గురించి చేసిన స్కాన్‌లో 'వాటర్ చాలా ఎక్కువై పోయింది. శిశువు పొట్ట (జీర్ణాయశయం) సరిగా కనిపించట్లేదని, బహుశా అన్ననాళ నిర్మాణం సరిగ్గా జరగకపోయి ఉండొచ్చ'ని అన్నారు. వాళ్లన్నదే నిజమైతే.. బిడ్డ పుట్టిన తర్వాత ఎటువంటి వైద్యం అవసరమవుతుంది. ఆపరేషన్ తప్పనిసరిగా చేయాలా? మీరు చెప్పే వివరాల ప్రకారం.. మీకు ఈసోఫేజీల్ అట్రేషియా (పిండస్థ దశలో అన్నవాహిక నిర్మాణం సరిగా జరగకపోవడం) ఉండి ఉండొచ్చు. పిండాభివృద్ధి దశలో అన్నవాహిక, శ్వాస నాళం ఒకే నాళం నుంచి వేరుపడి, రెండు వేర్వేరు నాళాలుగా రూపొందుతాయి. అన్నవాహిక జీర్ణాశయంతో అనుసంధానమై ఉంటుంది. శ్వాసనాళం ఊపిరితిత్తులలోకి తెరుచుకుంటుంది. పిండాభివృద్ధి జరిగేటప్పుడు ఈ చీలిక సరిగా జరగకపోతే అన్ననాళం ముందు మూసుకుపోవడం లేదా అన్నవాహిక చివరివైపు శ్వాసనాళానికి అతుక్కుని ఉండటం జరుగుతుంది. ఈసోఫేజీల్ అట్రేషియా, ట్రేకియో ఈసోఫేజీల్ ఫిస్టులా సమస్య అయి ఉండడానికి ఆస్కారముంది. ఈసోఫేజీల్ అట్రేషియా సమస్యను బిడ్డ పుట్టిన తర్వాత పరీక్షలు చేసి మాత్రమే నిర్ధారణ చేయగలం. ట్రేకియా ఈసోఫేజీల్ ఫిస్టులా, ఈసోఫేజీల్ అట్రేషియానే ఉన్నట్లయితే ఆపరేషన్ చేసి నయం చేయవచ్చు. ఇలా అనుమానం ఉన్నప్పుడు.. బిడ్డ పుట్టిన తర్వాత వెంటనే పరీక్ష చేయాలి. పాలు ఇవ్వకుండా ట్యూబ్ వేసి, ఎక్స్‌రే తీసి సమస్యను నిర్ధారించాలి. కేవలం ఈసోఫేజీల్ అట్రేషియానే అయితే ఆపరేషన్ తర్వాత పెద్దగా ఇబ్బంది ఉండదు. పెద్దయ్యాక మామూలుగా ఉంటారు. కానీ, బిడ్డకు ఈ సమస్య మాత్రమే ఉందా? దీనితోపాటు వేరే అవయవాల్లోనూ నిర్మాణ లోపం ఉందేమో పరీక్షించాలి! గుండె, కాలేయం, కిడ్నీ వంటి అవయవాల్లో ఏదైనా నిర్మాణ లోపం ఉందని ఉంటే.. జన్యు సంబంధమైన సమస్యలున్నట్లుగా అనుమానించాలి. కేవలం ఈసోఫేజీల్ అట్రేషియానే ఉండి ఉంటే ఆపరేషన్‌తో నయం చేయవచ్చు. పుట్టిన వెంటనే బిడ్డకు ఆపరేషన్ చేయగల వైద్యులు, వసతులు ఉన్న హాస్పిటల్‌లో ప్రసవం కోసం చేరడం మంచిది. అప్పటి దాకా వైద్య పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ల సలహాలు పాటించండి.

## స్టాక్ మార్కెట్లలో రికవరీ 1961 పాయింట్లు
# వృద్ధితో సెన్సెక్స్ 24 వేలకు చేరువలో నిఫ్టీ



అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో ప్రాసిక్యూటర్ల అభియోగాల నేపథ్యంలో గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1961.32 పాయింట్లు (2.54 శాతం) పుంజుకుని 79,117.11 పాయింట్లకు చేరుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 555 పాయింట్లు (2.38 శాతం) లబ్ధితో 23,905 పాయింట్ల వద్ద స్థిర పడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.2 లక్షల కోట్లు పెరిగి రూ.432.55 లక్షల కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ లతోపాటు టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ ఇండెక్సులు దాదాపు మూడు శాతం పుంజుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, మెటల్, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్సులు 1-2 శాతం మధ్య లాభ పడ్డాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి అమెరికాలో నిరుద్యోగిత 6,000 తగ్గి ఏడు నెలల కనిష్టానికి పడిపోయింది. అమెరికాలో హెల్తీ లేబర్ పరిస్థితులు భారత ఐటీ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తాయి. అదానీ గ్రూపు షేర్లు ఆరు శాతం వరకూ తిరిగి పుంజుకున్నాయి. అంబుజా సిమెంట్ ఆరుశాతం, ఏసీసీ 4 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 2.5 శాతం, ఇతర సంస్థలు 1-2 శాతం మధ్య పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులతోపాటు మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలోపేతం చేశాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకులు %-% ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్.. రికవరీకి దోహద పడ్డాయి.

## ఉద్యోగులకు షాక్ 500 మందిపై
# వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# జియో, ఎయిర్‌టెల్‌లకు షాక్

## సెప్టెంబర్‌లో కోటి మంది మొబైల్ కస్టమర్లు గుడ్‌బై
## బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పరిధిలోకి మరో 8.5 లక్షలు





ప్రైవేట్ టెలికం దిగ్గజాలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టారిఫ్‌లను పెంచిన నాటి నుంచి వరుసగా మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు సెప్టెంబర్ నెలలోనూ ఏకంగా కోటి మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు కోల్పోయారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు మాత్రం 8.5 లక్షల మంది మొబైల్ యూజర్లు చేరారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబర్ నెలలో రిలయన్స్ జియో 79.69 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, భారతీ ఎయిర్‌టెల్ 14.34 లక్షల యూజర్లు, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ నుంచి 15.53 లక్షల మంది వెళ్లిపోయారు. సెప్టెంబర్ చివరి నాటికి జియో మొబైల్ సబ్‌స్క్రైబర్లు 46.37 కోట్లు, ఎయిర్‌టెల్‌కు 38.34 కోట్లు, వొడాఫోన్ ఐడియా 21.24 కోట్ల మంది ఉన్నారు. అలాగే ఇదే సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కింద 9.18 కోట్ల మంది ఉన్నారు. జూలై నెలలో మొబైల్ టారిఫ్ చార్జీలను 10-27 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రైవేట్ టెలికం దిగ్గజాలు ప్రకటించాయి. దీంతో మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ బాట పట్టారు.

## అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్
## రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి



అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.

# ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ



## మరో 8 పైసలు పతనం
## తొలిసారి 84.50 వద్దకు విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. గురువారం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మరో 8 పైసలు నష్టపోయి తొలిసారి 84.50 వద్దకు చేరింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన ముడి చమురు ధరలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు.. ఇలా అనేకాంశాలు ఫారెక్స్ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అమెరికా డాలర్.. ఇన్వెస్టర్లకు సురక్షితంగా కనిపిస్తున్నదని చెప్తున్నారు. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ), ముఖ్యంగా ఎఫ్ఐఐ తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇది కూడా రూపాయిపై ఒత్తిడిని పెంచిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, రూపాయి విలువ మరింతగా పడిపోతే దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం పెద్దగానే ఉంటుందన్న ఆందోళనలు ఇప్పుడు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. దిగుమతులు భారమై ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే వీలుందని హెచ్చరిస్తున్నారు.

### బంగారం లాంగ్ జంప్

బంగారం ధర ఒక్కరోజే భారీగా పెరిగింది. దేశీయ మార్కెట్‌లో గురువారం తులం రూ.1,400 ఎగిసింది. దీంతో ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి విలువ మళ్లీ రూ.80,000 మార్కును సమీపిస్తూ రూ.79,300 పలికింది. ఆభరణాల అమ్మకందారులు, ఇతర వ్యాపారుల నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.77,950గా నమోదైంది. 22 క్యారెట్ రూ.71,450 వద్ద ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర ఢిల్లీలో రూ.93,000గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్స్ గోల్డ్ 2,695.40 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 31.53 డాలర్లు పలికింది. దీపావళి సమయంలో దేశీయంగా బంగారం ధర తులం ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.82,400 పలికిన విషయం తెలిసిందే. అయితే దేశ, విదేశీ పరిణామాల నడుమ రూ.5,500 మేర పడిపోయింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నది.

# మార్కెట్లకు అదానీ షాక్

## అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులు
## ఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరి
## లంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లు



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్‌పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్‌బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి..ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినట్లైంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్‌కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్‌డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేదు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్‌నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్‌కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్‌బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

# లాభాల బాటలో యాపిల్
# ఇండియా నికర లాభం ఎన్ని కోట్లంటే



ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఐ ఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా భారతదేశంలోని ఎగువ మధ్యతరగతి యువత యాపిల్ ఫోన్లను వాడడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా యాపిల్ ఫోన్లను భారతదేశంలోనే రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఇండియా కళ్లు చెదిరే లాభాలను ఆర్జించింది. యాపిల్ ఇండియా లాభాల తాజా నివేదికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యాపిల్ ఇండియా మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.67,121.6 కోట్ల ఆదాయాన్ని నివేదించింది . ఐఫోన్ అమ్మకాలు పెరిగినందు వల్ల అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 36 శాతం పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లాభం రూ.2,229 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,745 కోట్లకు పెరిగింది. టోఫ్లర్ షేర్ చేసిన కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ విషయం స్పష్టం అయ్యింది. తాజా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో సహా యాపిల్ ఐఫోన్ అమ్మకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ విషయం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఆదాయం భారీగా 47.8 శాతం పెరిగి రూ.49,321 కోట్లకు చేరుకుంది. యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్‌లు, మ్యాక్, ఐ ప్యాడ్, వేరబుల్స్‌తో పాటు ఇతర సేవలతో యాపిల్ ఇండియా దాదాపు 11 బిలియన్ల డాలర్ల విక్రయాలను ఆర్జించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించిన వివరాల ప్రకారం యాపిల్ ఇండియాకు సంబంధించిన ఆదాయాలు ఇప్పటికీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంటే తక్కువగా ఉన్నాయి. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.03 ట్రిలియన్ల అమ్మకాలను సాధించింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.98,924 కోట్లుగా ఉంది. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో సామ్‌సంగ్ లాభం రూ.8,188 కోట్లుగా ఉంటే అంతకు ముందు సంవత్సరంలో ? 3,452 కోట్ల నుంచి రెట్టింపు అయింది. ఐఫోన్ అమ్మకాలతో పాటుగా యాపిల్ సంస్థ పీసీ డీల్స్‌లో కూడా పెరుగుదలను చూస్తోంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లేల ఆవశ్యకత ఆధారంగా ఐప్యాడ్‌ల పెరుగుదలను చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో యాపిల్ బాగా రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ షిప్‌మెంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2023లో 9.7 మిలియన్లకు చేరుకుంది. 2024లో 12 మిలియన్లకు పైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.


## టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు
# మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చిన పండగల సీజన్

దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నేటి కాలంలో బైక్ ప్రతి ఒక్కరికీ కనీస అవసరంగా మారింది. విద్యార్థులు, మహిళలు, పెద్దలు తమ అవసరాలకు తగినట్టుగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 11 నుంచి 14 శాతం వృద్ధిని సాధించాయి. ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు. ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు మందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు



బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి. గతేడాది అక్టోబర్ నెలలో 18.96 లక్షల యూనిట్లు అమ్ముడు కాగా.. ఈ సారి14.20 శాతం పెరిగాయి. మొత్తం 21.64 లక్షల యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. కార్లు, ఎస్ యూవీలతో పాటు ద్విచక్ర వాహనాల విక్రయాలు అత్యధిక స్థాయికి వెళ్లాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నివేదిక ప్రకారం.. ఒక్క అక్టోబర్ నెలలోనే 3.93 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. ద్విచక్ర వాహనాల పరిశ్రమకు పండగ సీజన్ కలిసి రావడంతో తయారీ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దేశంలో ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను ఈ అమ్మకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# వైరస్‌లు క్యాన్సర్ కారకాలు



శరీరంలో ఏదైనా భాగంలో కణాల పెరుగుదల అదుపులేకుండా పెరిగి ఇతర భాగాలకు వ్యాపించడాన్ని క్యాన్సర్‌గా పేర్కొంటారు. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది ప్రజల అనారోగ్యానికి, మరణాలకు క్యాన్సర్ ప్రధాన కారణంగా ఉంటున్నది. ఇప్పుడు ఇతర కారకాలతోపాటు వైరస్‌లు కూడా కొన్ని రకాల క్యాన్సర్లను కలగజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నట్టు ఆరోగ్య రంగ నిపుణులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వైరస్‌లు క్యాన్సర్‌ను ఎలా కలగజేస్తాయి, వాటిని నిరోధించడానికి ఎలాంటి వ్యూహాలను అనుసరించాలో అవగాహన ఉండాలి. ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే అతి సూక్ష్మ అంటురోగాల కారకాలే వైరస్‌లు. ఇవి బయటి వాతావరణంలో నిర్జీవులుగా ఉంటాయి. ఒకసారి జీవిలో ప్రవేశించాయంటే ఆ జీవి కణాల్లో అభివృద్ధి చెందుతూ జీవ లక్షణాలను ప్రదర్శిస్తాయి. అయితే, కొన్ని రకాల వైరస్‌లు అవి ఆశ్రయించిన (హోస్ట్) జీవి కణాల పనితీరులో కలిసిపోయేలా మార్పుచెందుతాయి. దీనివల్ల కణాల సాధారణ విధుల్లో అవాంతరాలు ఏర్పడతాయి. ఇలాంటి వాటిలో 'ఆంకోజెనిక్' లేదా 'ట్యూమర్ వైరస్‌లు'గా పిలిచే అనేక వైరస్‌లు మనుషుల శరీరంలో క్యాన్సర్ అభివృద్ధికి కారణంగా ఉంటాయి. వీటిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వైరస్‌లు (హెచ్‌బీవీ, హెచ్‌సీవీ), లాలాజలం, ఇతర శరీర ఫ్లూయిడ్ల ద్వారా వ్యాపించే 'ఎప్‌స్టీన్ బార్ వైరస్' (ఈబీవీ), హ్యూమన్ ఇమ్యునో డెఫీషియెన్సీ వైరస్ (హెచ్‌ఐవీ) లాంటివి ప్రసిద్ధి చెందిన క్యాన్సర్ కారక (ఆంకోజెనిక్) వైరస్‌లుగా ఉన్నాయి. ఈ వైరస్‌లు క్యాన్సర్‌కు దారితీసే మార్గాలు వేర్వేరుగా ఉంటాయి. కాకపోతే అవి వ్యాపించే విధానం మాత్రం దాదాపుగా ఒకేలా ఉంటుంది. ఉదాహరణకు, హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) ఆంకోప్రోటీన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది కణం పనితీరు సాఫీగా సాగిపోయే ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. నియంత్రణ లేకుండా కణాలు పెరిగిపోయే క్రమాన్ని ప్రోత్సహిస్తుంది. చివరికి ప్రాణాంతకమైన క్యాన్సర్ అభివృద్ధి చెందడానికి దారితీస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి, సి వైరస్‌లు కూడా దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు, ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమవుతాయి. హెపటో సెల్యులర్ కార్సినోమా అనే క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును పెంచుతాయి. రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వ్యక్తులలో, హెచ్‌ఐవీ సోకిన వారిలో వైరస్ సంబంధిత క్యాన్సర్లు అభివృద్ధి చెందే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

### రోగాల భారం...

ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో క్యాన్సర్ ముప్పు వైరల్ ఇన్ఫెక్షన్లతో ముడిపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) అంచనాల ప్రకారం సంవత్సరానికి ఇరవై లక్షలకుపైగా క్యాన్సర్ కేసులు క్యాన్సర్ కారక వైరస్‌లతో (ఆంకోజెనిక్ వైరస్‌లు) సంబంధం కలిగి ఉన్నాయి. దాదాపు 90 శాతం గర్భాశయ క్యాన్సర్లకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ), కాలేయ క్యాన్సర్లలో ఎక్కువ భాగం హెపటైటిస్ బి (హెచ్‌బీవీ), హెపటైటిస్ సి (హెచ్‌సీవీ)లు కారణం అవుతున్నాయి. అయితే, వైరస్ ఇన్ఫెక్షన్లు, వాటి కారణంగా క్యాన్సర్లు రాకుండా నివారించడంలో ప్రభుత్వాలు చేపట్టే ప్రజా ఆరోగ్య కార్యక్రమాలే కీలకపాత్ర పోషిస్తాయి.

### నివారణకు బహుళ నమూనా...

వైరస్‌ల వల్ల అభివృద్ధి చెందే క్యాన్సర్లను నిరోధించడానికి ఆయా రకాల వైరస్‌ల వ్యాప్తిని తగ్గించడం, టీకాలు వేయడం, ముందుగానే స్క్రీనింగ్ పరీక్షలు చేయడం, ఇన్ఫెక్షన్లకు తగిన చికిత్స అందించడం వంటి బహుళ నమూనా (మల్టీ మోడల్) విధానాన్ని అనుసరించాల్సి ఉంటుంది.

### టీకాలు (వ్యాక్సినేషన్)...

క్యాన్సర్ నివారణలో టీకాలు ప్రభావవంతంగా పనిచేస్తాయని రుజువైంది. మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్‌పై పోరాటానికి హెచ్‌పీవీ టీకా సమర్థంగా పనిచేస్తుంది. అదేవిధంగా, హెపటైటిస్ బి వైరస్‌తో వ్యాపించే కాలేయ క్యాన్సర్ ప్రాబల్యాన్ని తగ్గించడంలో హెపటైటిస్ బి టీకాలు ప్రభావవంతమైన పరిష్కారంగా చెప్పొచ్చు. ప్రజారోగ్య ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా చిన్న వయసులోనే అవసరమైన టీకాలు వేయించుకోవడం, అధిక టీకా రేట్లు నమోదు కావడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి.

### స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు...

గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు పాప్ స్మియర్ టెస్ట్, హెచ్‌పీవీ పరీక్షలు చేయించుకోవడం వంటివి వైరస్‌లతో వచ్చే క్యాన్సర్లను ముందుగా గుర్తించేందుకు ఉపకరిస్తాయి. ముఖ్యంగా ముప్పు ఎక్కువగా ఉన్న వారి విషయంలో క్యాన్సర్ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయి. చికిత్సను సులభతరం చేస్తాయి.


### యాంటీవైరల్ థెరపీ...

హెపటైటిస్ బి వైరస్, హెపటైటిస్ సి వైరస్ వంటి దీర్ఘకాలిక వైరల్ ఇన్ఫెక్షన్లకు యాంటీవైరల్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. వీటితో వైరస్ స్థాయిలను సమర్థంగా తగ్గించుకోవచ్చు. ఆ విధంగా క్యాన్సర్ అభివృద్ధి చెందే ముప్పును కూడా తగ్గించవచ్చు. హెపటైటిస్ సి చికిత్సలో ప్రత్యక్షంగా పనిచేసే డైరెక్ట్ యాక్టింగ్ యాంటీవైరల్ ఏజెంట్ల పురోగతి పూర్తి వైరస్ నిర్మూలనకు, క్యాన్సర్ తగ్గడానికి అవకాశం ఇస్తుంది.

### ప్రజా ఆరోగ్య కార్యక్రమాలు...


వైరస్‌లు, కాన్సర్ల మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజలకు తెలియజేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయి. అంటువ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయి, టీకాల ప్రాముఖ్యం, వ్యాధుల బారినపడటాన్ని తగ్గించడానికి సురక్షిత చర్యలు తీసుకోవడం వంటివి ఈ వ్యాధుల ప్రభావాన్ని బాగా తగ్గిస్తాయి. వ్యాధి నిరోధకత పెంపు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇన్ఫెక్షన్లు సులభంగా సోకుతాయి. కాబట్టి ఇమ్యూనిటీ బలహీనంగా ఉన్నవాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా హెచ్‌ఐవీ, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి బలహీనమైన రోగ నిరోధక వ్యవస్థ ఉన్న సమూహాలు ఎదుర్కొనే ముప్పును తగ్గించడానికి తగిన టీకా కార్యక్రమాలు, స్క్రీనింగ్ చర్యలు దోహదపడతాయి. వైరస్‌లు సాధారణ జలుబు మొదలుకుని క్యాన్సర్ల వ్యాప్తి వరకు ఎన్నో ఆరోగ్య సమస్యలకు కారకాలుగా ఉంటాయి. ఈ సవాలును సమర్థంగా ఎదుర్కోవడానికి వివిధ రంగాల నుంచి సమష్టి కృషి అవసరమవుతుంది. వైరస్ ప్రేరిత, వైరస్ సంబంధిత క్యాన్సర్లను నివారించడంలో టీకాలు, స్క్రీనింగ్, యాంటీవైరల్ థెరపీలు కీలకమైన అంశాలు. ఈ రక్షణ చర్యలపై ప్రభుత్వాలు, ఆరోగ్య రంగ సంస్థలు దృష్టి సారించడం ద్వారా వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితులను కూడా మెరుగుపర్చుకోవచ్చు. అయితే, వైరస్‌లు, క్యాన్సర్ల మధ్య పరస్పర చర్యలపై అంతర్జాతీయంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి. కాబట్టి, క్యాన్సర్లను నివారించే దిశగా ఔషధాలు, చికిత్సలు అభివృద్ధి చేసే దిశగా నిరంతర అధ్యయనం, కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# గుండెల్ని పిండే కాలుష్యం



భారతీయ నగరాల్లో పెరిగిపోతున్న వాయు కాలుష్యం వల్ల గుండెజబ్బులున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వస్తున్నది. వాయుకాలుష్యం ఇతరులకంటే గుండె జబ్బులున్నవారికి మరింత ప్రాణాంతకమని అమెరికా పరిశోధకులు గుర్తించారు. స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సంస్థలతో కలిసి ఇంటర్‌మౌంటెన్ హెల్త్ సంస్థకు చెందిన పరిశోధకులు వాయు కాలుష్యం వల్ల ఆరోగ్య దుష్ప్రభావాలపై అధ్యయనం నిర్వహించారు. క్యూబిక్ మీటర్ గాలిలో 7 నుంచి 20 మైక్రోగ్రాముల కాలుష్య కారకాలు ఉన్న ఢిల్లీ మరికొన్ని నగరాల్లో ఈ అధ్యయనం నిర్వహించారు. గాలి కాలుష్యం 2.5 పీఎం స్థాయిలో ఉన్న ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు, గుండె జబ్బుతో బాధపడే వారి నుంచి రక్త నమూనాలను సేకరించి అధ్యయనం చేశారు. వాయు కాలుష్యం వల్ల గుండె జబ్బు బాధితుల రక్త నమూనాల్లో అనేక అనారోగ్యకారకమైన మార్పులు గుర్తించారు. గుండె జబ్బులు ఉన్నవాళ్ల రక్త నమూనాల్లో ఇన్‌ఫ్లమేటరీ బయోమేకర్స్ (%జజూ27, ×ూ%-18) చాలా ఎక్కువగా ఉన్నాయని తేలింది. గుండె జబ్బులు లేనివాళ్లలో ఏ మార్పూ కనిపించలేదు. హృద్రోగులు వాయు కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం చెబుతున్నది. ఎంత జాగ్రత్తగా ఉంటే గుండెకు అంత మంచిది.

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పొడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.

# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%ొ% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం.

హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించిం ది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక 2014, అక్టోబర్‌లో బ్యాంక్ పేరును తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా మార్చారు. తెలంగాణలోని మిగతా ఐదు జిల్లాల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మూడు గ్రామీణ బ్యాంక్‌లున్నాయి. వాటితోపాటు ఏపీలోని శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు కలిసి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా ఏర్పడింది. 2016లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ విలీనం కావడంతో తెలంగాణలోని రెండు గ్రామీణ బ్యాంక్‌ల స్పాన్సర్ బ్యాంక్ ఒక్కటైంది. స్పాన్సర్ బ్యాంక్ పరంగా గ్రామీ ణ బ్యాంక్‌లు కలిపివేస్తున్నందున టీజీబీ, ఏపీజీవీబీలు రెండు కలిసిపోవాలి. కొత్తగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ప్రతిపాదన తెచ్చినందున తెలంగాణలోని నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఏపీజీవీబీ శాఖలను టీజీబీలో కలపాలి. అలా కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' పురుడు పోసుకుంటుంది. ఈ ఏడాది మొదట్లోనే రాష్ట్రానికి ఒక గ్రామీణ బ్యాంక్ అనే ప్రతిపాదనను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెరపైకి తెచ్చినా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏపీజీవీబీ ఉండటంతో చర్చ ముందుకు సాగలేదు. ఏపీజీవీబీ శాఖలు రెండు రాష్ట్రాల్లో ఉన్నందున ఆ వాటా లెక్కలను రెండు రాష్ట్రాలు కలిసి తేల్చుకోవాలి. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే రాష్ట్రానికి చెందిన 15 శాతం వాటా పరిస్థితి తెలుసుకొని ఉండాలి. కానీ, అలా జరగలేదు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ కాబట్టి హన్మకొండలో ఉన్న ఏపీజీవీబీ ప్రధాన కార్యాలయం తరలిపోతున్నది. పైగా ఏపీలోని గ్రామీణ బ్యాంక్‌లకు కెనరా బ్యాంక్ స్పాన్సర్ కానున్నది. ఏపీజీవీబీ వాటాను తెలంగాణలో ఎస్‌బీఐ, ఆంధ్రలో కెనరా బ్యాంకు పంపకాలు చేసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది.

## బంగారం మెరుపులు వచ్చే ఏడాది డిసెంబర్‌కల్లా రూ.90వేల పై మాటే



పెండ్లిండ్ల సీజన్ ప్రారంభం కావడంతో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి గిరాకీ పెరగడంతో కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం, వెండి ధరలు తిరిగి ధగధగ మెరుస్తున్నాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.600 వృద్ధితో రూ.78,050లకు చేరుకుంది. సోమవారం తులం బంగారం ధర రూ.77,450 వద్ద స్థిర పడింది. మరోవైపు కిలో వెండి ధర బుధవారం రూ.1,500 పుంజుకుని రూ.93,500 వద్ద ముగిసింది. సోమవారం కిలో వెండి ధర రూ.92 వేలు పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం రూ.600 పెరిగి రూ.77,650 వద్ద నిలిచింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.615 వృద్ధితో రూ.75,662లకు చేరుకున్నది. అలాగే డిసెంబర్ డెలివరీ వెండి కాంట్రాక్ట్స్ ధర రూ.677 వృద్ధితో రూ.91,190 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 19.50 డాలర్లు పెరిగి 2,634.10 డాలర్ల వద్ద స్థిర పడింది. రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగడంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కామెక్స్ సిల్వర్ లో ఔన్స్ వెండి ధర 0.79 శాతం పెరిగి 31.47 డాలర్లకు చేరుకున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగడంతోపాటు యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తే 2025 డిసెంబర్ నెలాఖరు నాటికి ఔన్స్ బంగారం ధర 3000 డాలర్లకు దూసుకెళ్తుందని ప్రముఖ రేటింగ్ సంస్థ గోల్డ్ మాన్ సాచెస్ అంచనా వేసింది. వివిధ కేంద్రీయ బ్యాంకుల నుంచి డిమాండ్ రావడం కూడా బంగారం ధరల పెరుగుదలకు మరో కారణం అని పేర్కొంది.

## గోల్డ్ లోన్ చెల్లింపుల్లో ఇబ్బందులకు చెక్ త్వరలో కొత్త విధానం తేనున్న ఆర్‌బీఐ



అత్యవసర పరిస్థితుల్లో చాలామంది ఆర్థిక అవసరాల కోసం బంగారాన్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకుంటారు. ఈ రుణాలు సురక్షితంగా ఉంటాయి. ప్రస్తుతం బంగారం రుణాలను వడ్డీతో కలిపి అసలు కలిపి చెల్లించాల్సిందే. దాంతో చాలామంది వడ్డీతో కలిపి గడువులోగా తిరిగి చెల్లించడం ఇబ్బందికరంగా మారుతున్నది. దాంతో బంగారు ఆభరణాలు వేలానికి వెళ్లే పరిస్థితి నెలకొంది. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపబోతున్నది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బంగారం ఆభరణాలపై తీసుకునే రుణాలను ఈఎంఐ రూపంలో చెల్లించే సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. బంగారు రుణాల మంజూరులో అవకతవకల నేపథ్యంలోనే ఈఎంఐ విధానం అయితే బాగుంటుందని ఆర్‌బీఐ భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వాస్తవానికి, బంగారు ఆభరణాలపై రుణాలు ఇవ్వడంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని సెప్టెంబర్ 30న ఆర్బీఐ సర్క్యులర్‌లో పేర్కొంది. బంగారంపై రుణాలు అందించే సంస్థల పనితీరులో అవకతవకలు జరిగినట్లు ఆర్‌బీఐ గుర్తించింది. రుణాల సోర్సింగ్, మదింపు కోసం ఉపయోగించే థర్డ్ పార్టీల్లో అనేక లోపాలు ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఆభరణాల వేలంలోనూ పారదర్శకత లేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల గోల్డ్ రుణాల్లో భారీగానే వృద్ధి ఉందని రేటింగ్ ఏజెన్సీ ఐసీఆర్ఏ అభిప్రాయపడింది. వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో మార్చి 2025 నాటికి రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకుల ఆభరణాల రుణాలు 51 శాతం పెరిగి రూ.1.4 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు పేర్కొన్నాయి.

## గోల్డ్ లోన్లకూ ఈఎంఐలు

**పరిచయం చేసే యోచనలో బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు**

**రుణాల మంజూరులో లోపాల్ని గుర్తించిన ఆర్బీఐ**



గోల్డ్ లోన్లకూ త్వరలో ఈఎంఐలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం గృహ, వాహన, వ్యక్తిగత, విద్యా తదితర రుణాలకే నెలవారీ వాయిదా చెల్లింపుల (ఈఎంఐ) సౌకర్యం ఉన్నది. బంగారాన్ని తాకట్టు పెట్టి తీసుకునే అప్పులకు ఈ సదుపాయం లేదు. అయితే ఈ రుణాల మంజూరులో ఆర్బీఐ రకరకాల లోపాలను గుర్తించింది. దీంతో బ్యాంకులు, గోల్డ్ లోన్ కంపెనీల వంటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు బంగారంపై రుణాలకూ ఈఎంఐలను తేవాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

### ఇదీ సంగతి..

బంగారు ఆభరణాలను తనఖా పెట్టి తీసుకునే రుణాల్లో లోపాలను గుర్తించామని ఈ సెప్టెంబర్ 30న ఓ సర్క్యులర్‌లో ఆర్బీఐ తెలిపింది. విలువ, పరిశీలన, రుణగ్రహీత ఆర్థిక సామర్థ్యం, వేలం వంటి అంశాల్లో బ్యాంకులు, రుణదాతలు నిర్లక్ష్యం చేస్తున్నారన్నది. తీసుకున్న అప్పును తిరిగి చెల్లిస్తారా? లేదా? అన్నది చూడాలని ఆర్బీఐ అంటున్నది. దీంతో ఈఎంఐ ఆధారిత వ్యవస్థను గోల్డ్ లోన్లకూ తేవాలనుకుంటున్నట్టు బ్యాంకర్లు చెప్తున్నారు. కాగా, సెప్టెంబర్ 30 నాటికి బ్యాంకులు రూ.1.4 లక్షల కోట్ల గోల్డ్ లోన్లను ఇచ్చాయి. గతంతో పోల్చితే 51 శాతం పెరిగాయి.

## వరుస పతనాలకు బ్రేక్

**సెన్సెక్స్ 239, నిఫ్టీ 65 పాయింట్ల లాభం**



దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. బ్యాంకింగ్, ఐటీ, వాహన షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడైనప్పటికీ సూచీలు లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులుగా నష్టపోయిన సూచీలు ప్రారంభం నుంచే లాభాల బాట పట్టాయి. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 239.37 పాయింట్లు అందుకొని 77,578.38 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ ఏడు రోజుల పతనం నుంచి లాభాల్లోకి మళ్లింది. మార్కెట్ ముగిసే సమయానికి 64.70 పాయింట్లు అందుకొని 23,518.50 వద్ద స్థిరపడింది. గత ఏడు సెషన్లలో నిఫ్టీ 1,030 పాయింట్లు లేదా 4.3 శాతం పతనం కాగా, సెన్సెక్స్ 3,000 పాయింట్లు తగ్గి 77,300కి పడిపోయిన విషయం తెలిసిందే. ఎఫ్ఐఐలు అమ్మకాలకు మొగ్గుచూపడం, కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, అమెరికా బాండ్ ఈల్డ్ బలపడటం సూచీల పతనానికి ప్రధాన కారణాలు. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టాటా మోటర్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్ షేర్లు లాభపడగా..రిలయన్స్, ఎస్బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టపోయాయి.

# హైదరాబాద్ ఆఫీస్‌కు గిరాకీ నై

**తగ్గిన కొత్త ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం చొప్పున పతనం**

**జూలై-సెప్టెంబర్‌కుగాను వెస్టియన్ నివేదిక**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేండ్లపాటు అత్యధిక డిమాండ్‌ను చూసిన హైదరాబాద్ రియల్టీకి ఇప్పుడు ఆదరణే కరువైపోయింది.అటు హౌజింగ్ మార్కెట్, ఇటు ఆఫీస్ మార్కెట్ రెండూ కుప్పకూలుతున్నాయి మరి. ఎన్నో ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీలు విడుదల చేస్తున్న వరుస నివేదికలే ఇందుకు నిదర్శనం. దేశీయ రియల్టీపై అందులో హైదరాబాద్ ఆఫీస్ మార్కెట్ తీరుతెన్నులపై రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ ఓ రిపోర్టునిచ్చింది. ఇందులో ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఆఫీస్ స్పేస్ సైప్లె, లీజింగ్ 25 శాతం పడిపోయినట్టు తేలింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరుగులకు బ్రేక్ పడిందా?.. సుమారు దశాబ్దకాలం కనిపించిన డిమాండ్ ఇప్పుడు కనుమరుగైపోతున్నదా?.. అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కన్సల్టెన్సీ ఏదైనా.. చెప్పేది మాత్రం ఒక్కటే. అదే.. హైదరాబాద్ నిర్మాణ రంగంలో నిస్తేజం ఆవరిస్తున్నదని. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ విడుదల చేసిన తాజా నివేదిక సైతం ఇదే చెప్తున్నది. మంగళవారం వచ్చిన ఈ రిపోర్టు.. హైదరాబాద్‌లోని ఆఫీస్ స్పేస్‌కు గిరాకీ అంతంతమాత్రంగానే ఉన్నట్టు తేల్చింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో మార్కెట్‌లోకి కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఆఫీస్ స్పేస్ గతంతో చూస్తే 25 శాతం తగ్గినట్టు పేర్కొన్నది. 4.1 మిలియన్ చదరపు అడుగులకే పరిమితమైనట్టు స్పష్టం చేసింది. అలాగే ఇదే సమయంలో లీజింగ్ కార్యకలాపాలు సైతం 25 శాతం క్షీణించి 2.79 మిలియన్ చదరపు అడుగుల వద్దే ఉన్నట్టు వెల్లడైంది.

### రివర్స్ గేర్‌లో..

దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలకు తమ కార్యాలయాల ఏర్పాటుకు ముందు గుర్తొచ్చేదే హైదరాబాద్. ఒకప్పుడు బెంగళూరు, ముంబైలకు ఈ ఘనత దక్కినా.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సుమారు పదేండ్లపాటు అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అందించిన సహకారంతో ఆ నగరాల స్థానంలోకి హైదరాబాద్ వచ్చి చేరింది. ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఫార్మా, బయోసైన్స్, ఏవియేషన్, డాటా సెంటర్లు ఇలా అన్నింటికీ హైదరాబాదే ప్రధాన కేంద్రంగా విరాజిల్లింది. కానీ ఇప్పుడు ఆ ఉత్సాహం సన్నగిల్లింది. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకొనేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆఫీస్ స్పేస్ సైప్లె కూడా అందుకు తగ్గట్టుగానే తగ్గుతూ వస్తున్నది. దీనిపై రియల్టీ వర్గాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి.

### ఢిల్లీ, బెంగళూరుల్లో..

ఓ వైపు హైదరాబాద్‌లో కొత్తగా వచ్చే ఆఫీస్ స్పేస్ క్షీణిస్తుంటే.. మరోవైపు బెంగళూరు, ఢిల్లీల్లో అది పెరుగుతూపోవడం గమనార్హం. ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో అందుబాటులోకి వచ్చిన నూతన ఆఫీస్ స్పేస్ 3.6 మిలియన్ చదరపు అడుగులు. గతంతో పోల్చితే 33 శాతం ఎక్కువ. అలాగే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోనూ 2.3 మిలియన్ చదరపు అడుగులకు ఎగిసింది. మునుపటితో చూస్తే ఇది ఏకంగా 360 శాతం పెరగడం విశేషం. ముంబైలో 0.90 మిలియన్ చదరపు అడుగులతో యథాతథంగా కొత్త ఆఫీస్ స్పేస్ సరఫరా ఉన్నది. చెన్నైలో స్వల్పంగా తగ్గగా, కోల్‌కతాలో ఏ-గ్రేడ్ ఆఫీస్ స్పేస్ సైప్లెనే లేదని వెస్టియన్ చెప్పింది. పుణెలో మాత్రం 26 శాతం తరుగుదల కనిపించింది. దీంతో హైదరాబాద్‌సహా దేశంలోని ఈ ఏడు ప్రధాన నగరాల్లో ఓవరాల్‌గా మార్కెట్‌లోకి కొత్త ఆఫీస్ స్పేస్ రాక 4 శాతం పడిపోయి జూలై-సెప్టెంబర్‌లో 12.8 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్టు వెస్టియన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

### లీజింగ్‌లో..

ఈ జూలై-సెప్టెంబర్‌లో బెంగళూరులో లీజింగ్ కార్యకలాపాలు 84 శాతం ఎగిసి 6.63 మిలియన్ చదరపు అడుగులకు చేరుకున్నాయి. పుణెలో 112 శాతం పెరిగి 2.33 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. చెన్నైలో లీజింగ్ కార్యకలాపాలు యథాతథంగానే ఉండగా, ముంబైలో స్వల్ప క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో 17 శాతం, కోల్‌కతాలో 45 శాతం తగ్గాయి. ఇక బ్యాంకింగ్, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో డిమాండ్ ఉన్నట్టు వెస్టియన్ చెప్తున్నది.

## నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు కానీ సాయంత్రం మాత్రం




దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం క్లోజ్‌లో ఉంటాయి. నేడు మహారాష్ట్ర ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో బంద్ ఉంటాయని ప్రకటించారు. కానీ సాయంత్రం మాత్రం కొన్ని రకాల ట్రేడింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. నేడు (నవంబర్ 20) బుధవారం స్టాక్ మార్కెట్‌లో ఉదయం సమయంలో ట్రేడింగ్ ఉండదు. ఈరోజున ఈక్విటీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ), సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాల్లో ఎలాంటి ట్రేడింగ్ ఉండదని నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బీఎస్ఈలు ప్రకటించాయి. అయితే మహారాష్ట్రలో ఈరోజు అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కమోడిటీ మార్కెట్ బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయబడుతుంది.

### సాయంత్రం మాత్రం...

అయితే సాయంత్రం సెషన్‌లో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో ట్రేడింగ్ కొనసాగుతుంది. ఇది సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచే ఉంటుంది. కొన్ని వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాలు రాత్రి 9 గంటల వరకు జరుగుతాయి. ఎన్నికల సంఘం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15, 2024న ప్రకటించింది. ఈ క్రమంలో 288 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు జరుగుతుండగా, 4,136 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓట్ల లెక్కింపు శనివారం నవంబర్ 23, 2024న జరుగుతుంది.

### ఈరోజు బ్యాంకులకు కూడా సెలవు...

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ప్రకారం నవంబర్ 20 న మహారాష్ట్ర అంతటా అన్ని బ్యాంకులు మూసివేయబడతాయి. అంతరాయం లేని ఆర్థిక లావాదేవీలను నిర్ధారించడానికి, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని అధికారులు ప్రకటించారు.

నిన్న మార్కెట్ ఎలా ఉంది?

భారత స్టాక్ మార్కెట్లో వరుసగా ఏడు రోజు క్షీణత మంగళవారంతో ముగిసింది. సెన్సెక్స్ 239.37 పాయింట్ల లాభంతో 77,578.38 వద్ద, నిఫ్టీ-50 64.70 పాయింట్ల లాభంతో 23,472.75 వద్ద ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు పెరగడం మార్కెట్‌ను బలపరిచింది. దేశీయ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు కూడా ఇండెక్స్‌కు మద్దతునిచ్చాయి. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 1,100 పాయింట్లు పెరిగింది. అయితే నిఫ్టీలోని 50 కంపెనీలలో 27 కంపెనీల షేర్లు చివరి గంటలో అమ్మకాల కారణంగా లాభాలు పరిమితమయ్యాయి.

### చివరి సమయంలో...

కానీ ట్రేడింగ్ చివరి గంటలో రష్యా, ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా విదేశీ పెట్టుబడిదారులు భారీ అమ్మకాల కారణంగా మార్కెట్ లాభాలను కోల్పోయింది. మంగళవారం నాటి సెషన్‌లో విదేశీ ఇన్వెస్టర్లు రూ. 3411 కోట్ల విలువైన షేర్లను విక్రయించగా, దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.2783.89 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబర్ 2024 తర్వాత విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు నవంబర్ నెలలో కొనసాగుతాయి. నవంబర్ మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు రూ.22420 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

## రోజుకు రూ.7 డిపాజిట్‌తో నెలకు రూ.5000 పెన్షన్ మోడీ సర్కార్ అద్భుతమైన స్కీమ్




ప్రతి ఒక్కరూ తమ సంపాదన నుండి కొంత మొత్తాన్ని ఆదా చేయడానికి ప్రయత్నిస్తారు. వారి డబ్బు సురక్షితంగా ఉన్న ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అలాగే మంచి రాబడిని కూడా పొందుతారు. ఇది కాకుండా, కొంతమంది తమ వృద్ధాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టడంతోపాటు పెట్టుబడి నుండి పదవీ విరమణ చేసిన తర్వాత ప్రతి నెలా ఒకేసారి మొత్తం లేదా పెన్షన్ పొందే పథకం కోసం చూస్తారు. ఈ సందర్భంలో, ప్రభుత్వం అటల్ పెన్షన్ యోజన చాలా ప్రజాదరణ పొందింది. దీని చందాదారుల సంఖ్య 7 కోట్లకు చేరింది. ప్రభుత్వ అటల్ పెన్షన్ యోజన పదవీ విరమణ తర్వాత ఎటువంటి ఆర్థిక సమస్యలు లేకుండా వృద్ధాప్యాన్ని సరదాగా గడపడానికి బాగా ప్రాచుర్యం పొందింది. ప్రభుత్వం పెన్షన్‌కు హామీ ఇస్తుంది. మీరు ప్రతి నెలా చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా మీ వృద్ధాప్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. ప్రతిరోజూ ఒక కప్పు టీ ధర కంటే తక్కువ పొదుపు చేయడం ద్వారా మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ పెన్షన్ యోజన ద్వారా వృద్ధాప్యాన్ని హాయిగా గడపాలన్న కల నెరవేరుతుంది. ఇందులో రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో పెట్టుబడికి వయోపరిమితి 18 నుండి 40 సంవత్సరాల వరకు నిర్ణయించబడింది.

### ప్రతి నెలా 5000 రూపాయల పెన్షన్

ఈ పథకం కింద పింఛను పొందాలంటే కనీసం 20 ఏళ్లపాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అంటే, మీకు 40 ఏళ్లు నిండి ఇంకా పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే, మీకు 60 ఏళ్లు వచ్చిన వెంటనే మీకు పెన్షన్ రావడం ప్రారంభమవుతుంది. మీ వయస్సు 18 సంవత్సరాలు అనుకుందాం.. ఆపై ప్రతి నెలా 210 రూపాయలు డిపాజిట్ చేయడం ద్వారా పెన్షన్ పొందవచ్చు. ఈ పథకంలో రోజుకు కేవలం 7 రూపాయలు మాత్రమే. మీరు 60 తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ పొందవచ్చు. మరోవైపు, మీకు 1,000 రూపాయల పెన్షన్ కావాలంటే, మీరు ఈ వయస్సులో ప్రతి నెలా 42 రూపాయలు మాత్రమే డిపాజిట్ చేయాలి. మీ వయస్సును బట్టి పెన్షన్ కోసం కొంత మొత్తాన్ని ప్రతి నెల డిపాజిట్ చేయాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అటల్ పెన్షన్ యోజనలో చేరడం ద్వారా భార్యాభర్తలిద్దరూ నెలకు 10 వేల రూపాయల వరకు పెన్షన్ పొందవచ్చు. మరోవైపు 60 ఏళ్లలోపు భర్త చనిపోతే భార్యకు పింఛన్ సౌకర్యం లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించినప్పుడు, నామినీకి మొత్తం డబ్బు తిరిగి వస్తుంది. ఇందులో మీ ఇన్వెస్ట్‌కు రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com